Reg. No. 1118

విడిపత్రిక ఒకఅణా.

యునైటెడ్ కెమికల్ డైమండ్ వర్క్స్.
ప్యాకరి మధురరోడు తిరుచినాపల్లి
కార్యాలయము 129 పెద్దబజారు తిరుచినాపల్లి
UNITED CHEMICAL DIAMOND ELECTRIC DIAMOND
చంద్రా క్వాలిటి వజ్రములు
ఆభరణములకు ప్రసిద్ధి చెందినవి. అన్నివూళ్లలో షరాబువ్యాపారులవద్ద దొరకును. నమ్మకమైన సీల్ లాట్లు
నూతి R శ్రీరాములు శెట్టి M.S. కృష్ణమూర్తి శెట్టి ప్రొప్రయిటర్లు N. ఆదినారాయణ శెట్టి N. రంగరాజులు నాయుడు.

ఆంధ్రపత్రిక

316201

Founder : K. NAGESWARA ROW

VOL 31 · THE ANDHRA PATRIKA MADRAS, WEDNESDAY, 16-8-1944 No. 116

కలరు కుంకము

పరస్వతి:—లక్ష్మమ్మగారూ! ఎప్పుడు లేని కళ నేడు మీమొహంలో కనిపిస్తున్నదే! ఏమిటక్కా అది.
లక్ష్మమ్మ:—ఔనక్కా! ఏమంటారా! మొన్న మా యింటాయన చెన్నపట్నం వెళ్లారుగదా! అప్పుడు టి. గురుస్వామిశెట్టిగారిఖాట్లో కలర్ కుంకుమ కొనితెచ్చారు. అది పెట్టుకొన్నాను. అంచేత ఆగళ!
పరస్వతి:—ఆ అడ్రసు నాకుగూడ చెప్పుమా కొన్నిచుకుంటాను.
లక్ష్మమ్మ:—టి. గురుస్వామిశెట్టిగారు
144, ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

నాయకుల విడుదల

ఒడంబడిక కుదరగానే లీగు కోరుతుంది

సర్ యామిన్‌ఖాన్ ప్రకటన

లక్నో, ఆగస్టు 14: కాంగ్రెస్-లీగు పరిష్కారం కుదిరితే తప్పకుండా కాంగ్రెసు నాయకుల విడుదలను లీగు కోరుతుందని సర్ మహమ్మద్ యామిన్ ఖాన్ గారు చెప్పారు.

గాంధీ-జిన్నా సమావేశాన్ని గూర్చి ఇల్లా చెప్పారు: గాంధీ-జిన్నా అంటే మాకు పరమగౌరవం వుంది. వారి అభిప్రాయాన్ని జాగరూకతతో వుంటాము. ఇప్పుడిది సాధ్యపడకపోతే మళ్లీ ఒక 50 ఏండ్లు మనకు మోక్షంలేదని వారికి తెలుసు. యుద్ధంఅయ్యేలోపున భారతీయుల చేతుల్లోకి అధికారం రావాలి. బాతిని వదిలి పెట్టినమీదట రాజగోపాలాచారిగారు గావిస్తున్న ప్రకటనలు ప్రతిష్టంభన పరిష్కారానికి ఎంత మాత్రం తోడ్పడవు. జిన్నా, గాంధీకు పరిపూర్ణమైన స్వేచ్ఛవుండాలి వైస్రాయి వీటిలో దుర్వినియోగం చెయ్యబడుతోంది. మేము దాన్ని ఎంతమాత్రం సహించము

గాంధి తప్పిదముల జాబితా!

సావర్కారుగారి ప్రకటన

బొంబై, ఆగస్టు 14: అహింసనీ, సత్యమనీ, భగవదేచ్ఛనీ గాంధి ఎప్పటికప్పుడు ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించి, రాజకీయంగా చేసిన తప్పిదముల జాబితా నొకదానిని విడిచిన్తూ హిందూమహాసభాధ్యక్షులు శ్రీ సావర్కారుగారు నేడొక ప్రకటన జేశారు. గాంధీజులకు, కాంగ్రెసులోని ఇతరులకు పడదు లేదని ఆయన తెలియజేస్తున్నారు. గాంధి-జిన్నా సమావేశ విజయం కొరకై జరిగిన ప్రార్థనల దినాన్ని 'పశ్చాత్తాప దినం'గా ఆయన పేర్కొని గాంధి వైఖరిని అనితంగా విమర్శించారు.

నార్మండీలో నాజీసేనలకు సర్వనాశన ప్రమాదం

ఫలెయిసీవద్ద మిత్రసేనల చక్రబంధం

ఫలెయిసీవద్ద జర్మన్ సేనల పలాయన మార్గాన్ని మిత్రసేనలు చకచకా బంధించివేస్తున్నవి. ఇప్పుడు ఈ మార్గం వెడల్పు దాదాపు 13 మైళ్లవరకు తగ్గిపోయింది. బ్రిటిషు, కెనడియన్ సేనలు ఫాన్‌క్లూగ్ సైనిక స్థానాలపై ఎన్నిచోట్ల వీలైతే అన్నిచోట్లా తీవ్రమైన పోట్లు పొడుస్తున్నది. ఈ చక్రబంధంలో చిక్కుబోతున్న అపారజర్మన్ సైనికబలం సర్వనాశనం కాగల ప్రమాదం ఏర్పడుతున్నది. మోర్టెయిన్‌నుంచి పురోగమిస్తున్న మిత్రసేనలు ఆరుమైళ్లు ముందుకు పోయి గెర్ అనేపట్టణాన్ని చేరినవి. బారెంట్‌ను దాటిన మిత్రసైనికులు దాంఫ్రంట్ చేరుతున్నారు; ఆర్జెంటాన్‌కు 14 మైళ్ల నైరుతిదిశనవున్న రేన్స్‌పైకి పోతున్న సేనలు అధివజర్మన్ ప్రతిఘటనను ఎదుర్కొంటున్నది. అలెంకాన్‌వద్ద శత్రురక్షణ స్థానాల విధ్వంసం సాగిపోతున్నదని కూడా 'సుప్రీమ్' కార్యాలయ ప్రకటన తెలుపుచున్నది.

లండన్, ఆగస్టు 14; వైర్-మోర్టెయిన్ రంగంనుంచి పలాయనం సాగిస్తున్న జర్మనుసేనలు ఇంచుమించు సర్వనాశన ప్రమాదానికి గురి అయినట్లే భావించవచ్చునని 'సుప్రీమ్' కార్యాలయప్రకటన తెలియజేస్తున్నది:

ఫలెయిసీ-ఆర్జెంటాన్‌ల మధ్యవున్న పలాయన మార్గాన్ని మిత్రసేనలు బంధించి మూసివేస్తున్నవనీ, మిత్రదళాల కత్తెర వ్యూహం పూర్తికాకముందే తన సేనలను తూర్పుదిశకు తిరోగమింపజేసి, ప్రమాదం తప్పించుకోవాలని ఫాన్‌క్లూగ్ విశ్వప్రయత్నం చేస్తున్నాడనీ రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

జర్మన్ సేనలు పట్టుపగలే ఈవిధంగా పలాయనానికి ఉపక్రమించినవి కాబట్టి, మిత్రవిమాన, సైనికబలాల విజృంభణకారణంగా వాటి నాశనం తప్పనిసరేనని కూడా ఈ విలేఖరి తెలియజేస్తున్నాడు.

పశ్చిమదిశనవున్న జర్మన్ సైన్యమంతా చక్రబంధ ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నది. ఫలెయిసీకి తూర్పుగా జర్మన్ సేనలకు మిగిలివున్న పలాయనమార్గం వెడల్పు దాదాపు 18 మైళ్లు వుంటుంది. ఈ వెడల్పు కూడా క్రమేపీ తగ్గిపోతున్నది. ఎంతమంది జర్మన్ సైనికులను నాజీసేనాని ఫాన్‌క్లూగ్ ఈ ప్రమాదంనుంచి తప్పించగలడో అంచనా వెయ్యడం కష్టం.

మిత్రసేనల భారీపిరంగులు ఈ పలాయనమార్గంపై కాల్పులు సాగిస్తున్నవి. మిత్రఫిరంగులు రస్తాల పైకివచ్చి కాల్పులు సాగిస్తున్న జర్మనుసేనలను మిత్రటాంకు దళాలు యథేచ్ఛగా వెన్నాడి తరమడం ప్రారంభమైనట్లయితే, శత్రుసేనల విచ్ఛిత్తి తప్పదు.

యుద్ధరంగంపై ఆకాశం నిర్మలంగా వున్నందువల్ల, మిత్రవిమానదళాలు విరివిగా విజృంభించడానికి వీలవుతున్నది. చక్రబంధవ్యూహం పూర్తి అయి, శత్రుసేనలు ఊపిరి సలపని పరిస్థితిలో పడిపోగానే మిత్రవిమానాలు విధ్వంసక కార్యక్రమాన్ని నిజంగా ఛిద్రపరచనీ, అంతటితో ఇక్కడి జర్మన్ సేనల పని సరి అనీ ఏర్ చీఫ్ మార్షల్ సర్ ట్రఫోర్డ్‌లీ మ్యాలోరీ తెలియజేస్తున్నాడు.

ఏది ఎల్లాగైనప్పటికీ ఇప్పుడు మిత్రచక్రబంధంలో చిక్కుబడుతున్న జర్మనుసేనలు తిరిగి యుద్ధరంగానికి ఒక సైన్యస్వరూపంలో పంపడానికి మాత్రం వీలుండదని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి అభిప్రాయం యుద్ధరంగంనుంచి తూర్పుదిశకు శత్రుసేనల కదలిక విస్తారంగానే వున్నట్లు కనిపిస్తున్నది.

లీమాన్స్ పట్టణంనుంచి అలెంకాన్ మీదుగా ఉత్తరదిశగా పురోగమిస్తున్న అమెరికనుసేనలు ఇప్పుడు ఆర్జెంటాన్ ప్రాంతాన్ని చేరినవి. జర్మన్ సేనకు చక్రబంధ ప్రమాదం ఏర్పరచడానికి విశేషంగా కారణం ఈ అమెరికన్ సేనల పురోగమనమే. దీనికితోడు బ్రిటిషు, కెనడియన్ సేనలు దక్షిణదిశగా ఫలెయిసీవద్దకు పురోగమించినవి. వెనుకభాగంలో బలీయమైన సేనసేవుంది వారిద్వారా ప్రతిఘటనసాగిస్తు జర్మనులు తిరోగమిస్తున్నారు. వైర్ మొదలు ఫలెయిసీవైగా సముద్రం వరకూ ఉత్తర పార్శ్వంలో జర్మనులు బ్రిటిషు, కెనడియన్ దళాలను ప్రతిఘటిస్తున్నారు.

లీమాన్సకు, ఆర్జెంటాన్‌కు తూర్పుగా మిత్రసేనల పురోగమన విశేషాలను బయటపెట్టడానికి వీల్లేదు. డాంఫ్రంట్ పట్టణానికీ, మెయినీ పట్టణానికీ మధ్యగా అమెరికన్ సేనలు వారిన్నీనదినాటి చక్రబంధం మరి కొంచెం పకడ్‌బందీగావడానికి సహాయపడినవి. వీరు ఈ నది

4 వ పేజీ చూడుడు

'నన్ను జాలిదలచవలెను'

మహాత్ముని విజ్ఞప్తి

బొంబాయి, ఆగస్టు 14: "నాకు కల ప్రాణశక్తి లేశమైనను వ్యయము కాకుండ మీరు చూడవలెను. పత్రికలలో నేను వ్రాసిన వ్రాతలనుండి మీరు సమయజాలము సమృద్ధిగా దొరుకును.....నన్ను మీరు జాలిదలచవలెను.....నేను విచక్షణ చూపగూడదు. విచక్షణ చూపితినా యెందుకూ కొరగానివాడ నగుదును. నన్ను క్షమించితినని చెప్పుడు." అని గత ఆగస్టు 8 తేదీన జరిగిన ఫోరమ్‌పత్రిక ప్రథమ వార్షికోత్సవసమయమున తత్పత్రికా సంపాదకులను జోకిమ్ ఆల్వాగారికి లేఖ వ్రాయుచు మహాత్ముడు తెలిపెను

'గాంధీజీ వెంట రాజాజీ'

వార్ధా, ఆగస్టు 14: నేడు మహాత్ముని చూడనిదినము. తన కుటీరమునందలి వసారాలో కూర్చుని ఆయన దాదాపు ఒకగంట సేపు నూలు వడికెను.

శ్రీ రాజగోపాలాచారిగారు మహాత్మునితో బొంబాయి వెళ్లవచ్చును. వార్ధాలో గాంధిమహాత్ముని చూడజాలక పోయిన డా॥ ఎమ్. ఆర్. జయకరుగారు జిన్నా-గాంధి సమావేశమునకు పూర్వము బొంబాయిలో మహాత్ముని కలసికొనవచ్చునని గూడ తెలియుచున్నది

మహాత్ముని చూడవచ్చినవారికి హెచ్చరిక

మహాత్ముని కార్యదర్శి ప్యారేలాల్ గారు ఈ క్రిందిప్రకటన గావించుచున్నారు: సంభాషణకు ముందుగా సమయము నిర్ణయించుకొనకుండా యిదివరకువలెనే ప్రజలు సేవాగ్రామానకు వచ్చుచున్నారు. ఇతరులతో మాట్లాడుటకు మహాత్మునికి తీరిక లేదు. ప్రతిదినము వచ్చు ఉత్తరములను సైతము ఆయన చూచుకొనజాలకున్నాడు. కనుక తాను తప్పక చూడవలసినవారిని మాత్రమే ఆయన చూచుచున్నాడు. వార్ధాలో వసతులు పరిమితముగా నున్నవి. బజాజ్‌వాడీలో కొద్ది మందిమాత్రమే యుండ వీలగును. క్షేమనింపు అనులలో నున్నది. కనుక మహాత్ముని చూడవచ్చువారు ముందుగా సమయము నిర్ణయించుకొనకుండ రాగూడదనియు, మహాత్ముని చూచు అత్యవసరమైనప్పుడే రావలెననియు యిందుమూలకముగా ప్రార్థించుచున్నాను. అ. ప్రె.

17 తేదీన బొంబాయికి ఆచారిగారి ప్రయాణము

నాగపూరు, ఆగస్టు 14: ఆగస్టు 17 తేదీన, అనగా మహాత్ముకంటె ఒకరోజు ముందుగానే శ్రీ రాజగోపాలాచారిగారు బొంబాయికి బయలుదేరి వెళ్లెదరు.

గాంధి-జిన్నా సమావేశమునకు ముస్లిం లీగు కార్యదర్శియగు నవాబ్ జాదా లియాకతాలీఖానుగారు హాజరైనట్లయిన, శ్రీ రాజగోపాలాచారిగారుగూడ తత్సమావేశమునకు హాజరుకావచ్చునని తెలియుచున్నది. (యు. ప్రె)

వాల్కావైపు సోవియట్ దాడి

అసోవీ శిబిరము రష్యన్ సేనల వశం

మాస్కో, ఆగస్టు 14: ఆసోవీ పట్టణమును, శిబిరమును రష్యనులు ఆక్రమించారని మార్షల్ స్టాలిన్ ప్రకటన. తూర్పు ప్రష్యాను ప్రకృతిసిద్ధంగా రక్షిస్తున్న బిబర్జానది తుది దుర్గశ్రేణి మీద యీ పట్టణము ఉన్నది. తూర్పు ప్రష్యా సరిహద్దుకు 18 మైళ్లు దక్షిణములో ఆసోవీ దుర్గము కలదు. అక్కడికి 4 మైళ్లలో కలగోనియుడ్డు అను స్థలముకూడా రష్యనుల వశమైందని మాస్కో నిన్నరాత్రి ప్రకటించెను.

జర్మన్ ప్రకటన

వార్సాకు 110 మైళ్లు యీశాన్యములోను కోనిగ్స్ బర్గకు అదే దూరమునను గలయీ ఆసోవా పట్టణమును జర్మనులు ఖాళీచేసినట్లు యీదినం జర్మన్ వార్తా సంఘం ప్రకటించెను. ఆ జర్మన్ ప్రకటనయింకా యిలా తెలిపెను. స్కావు తటాకం ఆగ్నేయములో జర్మన్ శ్రేణులను రష్యనులు ఛేదించగల్గిరి. అక్కడ రష్యనుదళాలతో తీవ్రపోరాటం సాగుచున్నది. వార్సాకు యీశాన్యములోను, బియాలిస్టాక్ ఆగ్నేయమునను పలు శత్రుదాడులు తిరుగగొట్టబడెను. రష్యనులు కలుగజేసిన కొన్ని గండ్లు మూసివేయబడెను. బియాలిస్టా వాయవ్యాన శత్రువు విశేషటాంకులు, విమానాలు కాల్బలాలతో మన సేనలను పలు మైళ్ల దూరము వెనుకకు నెట్టగిల్గెను. లాట్వియా రంగంలో శత్రువు మవ శ్రేణిలోకి చొచ్చుకొనివచ్చుటకు గావించిన ప్రయత్నాలను మనవారు భగ్నపరచిరి.

వాల్కావైపు దాడి

సోవియటుబలాలు తూర్పు ప్రష్యాకు పక్కవాటుగా దెబ్బతీస్తూ సరిహద్దుకు దక్షిణంగా లోంజా అను జంక్షనువైపు తొందరగా వెళ్లుచున్నవి. ఈ జంక్షను 8 రోజుల్లకు కేంద్రముగానుంటూ, రాజ్ సరిహద్దుకు 22 మైళ్ల దూరమున నున్నది. రష్యనులు యిందు లోంజాపట్టణానికి 15 మైళ్ల దూరములో నున్నారు. ఆ పట్టణం రష్యనుల కైవసమైతే అక్కడనుంచి బిబర్జానది దుర్గశ్రేణిపై దాడితీయుటకు స్థావరం ఏర్పడును. దక్షిణాన విస్తులానది ఆగ్రస్థావరములో వార్సాకు దాదాపు 120 మైళ్ల దూరమున అతి ఉగ్రముగా తిరుగుదాడులు జరుపుచున్న జర్మన సేనలు సోవియటు శతఘ్నుల ధాటికి నిలువలేక వాటిబలం క్షీణిస్తున్నది

ఉత్తరరంగంలో రీగాటాలిన్ రైలు మార్గానగల వాల్కా అను ప్రధానజంక్షను స్థలమును సోవియటుబలాలు తొందరగ సమీపిస్తున్నవి. తూర్పుప్రష్యా రైల్వే మార్గాలను సోవియటువిమానాలు బాంబు చేస్తున్నవి.

ఆంట్‌స్లూ ఆక్రమణ

స్కావు పశ్చిమ నైరుతి దిశలలో సోవియట్లు 15½ మైళ్లు పురోగమించి భీకర పోరాటం జరిగినమీదట ఆంట్‌స్లూ రైల్వే పట్టణమును వశపరుచుకొన్నట్లు ఈరాత్రి సోవియటు అనుబంధ ప్రకటన తెలిపెను

4 వ పేజీ చూడుడు

అఖండ హిందూస్థాన్ నాయకుల సమావేశం

సావర్కారుగారి ఏర్పాటులు

బొంబాయి, ఆగస్టు 14: అఖండ హిందూస్థాన్ నాయకుల సమావేశమును సూచించుచు వి. డి. సవర్కారుగారు, పాకిస్థాను సూచనలకు విముఖులమని ప్రకటించుకొనినవారు ఏబదిమంది నాయకులకు పంపిన సంప్రతింపు జాబులకు ప్రతిరోజు జవాబులు వచ్చుచున్నయి. అందరివద్దనుంచి జవాబులు చేరినతర్వాత ఒక ప్రాతినిధ్యపు "ఆహ్వాన సంఘము"ను ఏర్పరచి, ఆహ్వాన సంఘము తరఫున పది మొదలు పన్నెండుమంది సంతకాలతో నాయకులందరికి ఆహ్వానములు పంపబడును. కేంద్రము ముప్పాతిక మూడుపాళ్లు ఢిల్లీకావచ్చును. తేదీలు ఆహ్వానసంఘముచే నిర్ణయించబడును.

పంజాబు హిందువుల ప్రతినిధి బొంబాయికి వెడలెను

లాహోరు, ఆగస్టు 14: నిన్న అఖిలపక్ష పంజాబు హిందూసభవారు గావించిన తీర్మానాను సారము పంజాబు హిందువుల అభిప్రాయమును మహాత్ముని కెరింగించుటకు గాను పంజాబు హిందూరక్షక సంఘ కార్యదర్శి లాలా బ్రజలాల్ గారు బొంబాయికి బయలుదేరి వెళ్లిరి. పంజాబు హిందువుల అభిప్రాయమును మహాత్ముని కెరింగించుటకు సభవారు కెప్టెన్ కేశబ్ చందరుగారిని గూడ నియమించి యుండిరి. కాని అనివార్యములకు కారణములవల్ల వారు వెళ్లజాలకపోయిరి. (అ. ప్రె.)

బ్రిటన్‌లో బాలురకు సైనికశిక్ష

లండన్, ఆగస్టు 14: 1926 అక్టోబర్ మొదటితేది డిసెంబర్ 31 వ తేది లోపల పుట్టిన బాలురంతా సైనికశిక్షకై సెప్టెంబర్ 2 వ తేదీన రిజిస్టర్ కావలెనని తెలుస్తున్నది.

'భారతదేశమునకై ప్రార్థనలు జరుపుడు'

కాంటర్‌బరీ ఆర్చి బిషప్ విజ్ఞప్తి

లండన్, ఆగస్టు 14: చర్చి ఆఫ్ ఇంగ్లండు ప్రయరణ శాఖవారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు: గాంధి-జిన్నా సమావేశము అతిత్వరలో జరుగునని తెలియుచున్నది. ఈ సమయమున, భారతదేశ అభ్యున్నతికై ప్రార్థనలు జరుపుట విధిమని కాంటర్‌బరీ ఆర్చి బిషప్ ఆంగ్ల దేశమునందలి క్రైస్తవ మహాజనములకు తెలుపగోరుచున్నాడు. భారతదేశ నిజక్షేమమునకు సాధనభూతమగు మార్గమును భగవంతుడు భారతనాయకులకు చూపుగాక యని ఈ సమయమున ప్రార్థింపవలసి యున్నది. రాయిటరు.

దక్షిణమెక్సికోలో మదాంచాంగ్-కై-షేక్

రయోడిజనీరో, (బ్రెజిల్) ఆగస్టు 14: ఇక్కడికి 47 మైళ్ల దూరంలోగల పెట్రోపోలీస్ పర్వతంపైనున్న ఒక ఆరోగ్యాశ్రమానికి మదాంచాంగ్-కై-షేక్ వెళ్లింది.

వాషింగ్టన్, ఆగస్టు 14: బహుశ రాబోవు సంవత్సర ప్రారంభమున బ్రేజిలు నుండి బయలుదేరి మాడాం చాంకేషేకు ఇంగ్లండు వెళ్లును. అని నేడు వైస్రాయి ఆర్థిక శాఖమంత్రి చెప్పెను. (రాయిటర్.)

డెన్మార్క్‌లో రాజకీయ హత్యలు

లండను ఆగస్టు 14: డెన్మార్క్‌లో రాజకీయ హత్యలు అనేకం జరిగిపోతున్నవని జర్మనీనశ్రమైన డేనిష్ రేడియోవార్త. "నిర్వంసకుడ"ని అనుమానించి ఒకపోలీస్ జవాన్ కాల్చివేయబడెను.

మార్సేల్స్ ఖాళీ?

లండన్, ఆగస్టు 14: మార్సేల్స్ నగరాన్ని ఖాళీచేయమని జర్మను సేనాధిపతి ఆజ్ఞాపించినట్లు విషీ రేడియోలో రాత్రి ప్రకటించారు.

మార్షల్ పెటా విషీ వదలెనా?

జూరిక్, ఆగస్టు 14: మార్షల్ పెటా, తదితర మంత్రులు కొందరు విషీ వదలివెళ్లిరని, జినివా జర్నల్' వార్త.

హిందూపురంలో ప్లేగు తీవ్రత

ఆరోగ్యచట్టం 75 వ సెక్షన్ అమలు

హిందూపురం, ఆగస్టు 14: ప్లేగువ్యాధి రోజురోజుకూ తీవ్రమౌతూవుంది. ఇప్పటికి 25 మంది చనిపోయినారు. పాఠశాలలు అన్నీ మూసివేయబడినవి. ప్రజలు పురమును వదలి వెళ్లుచున్నారు. ఆరోగ్యశాఖాధికారులు ప్లేగువారణ టీకాలను వేస్తున్నారు. బిల్లా మెడికల్ ఆఫీసరుగారు వచ్చి తనిఖీచేసి వెళ్లినారు.

స్టేషనకి సబ్ మేజస్ట్రేటుగారు ఆరోగ్యచట్టం 75 వ సెక్షన్‌ను అమలుపరచుచూ వుత్తరువులు చేసిరి ఈ వుత్తర్వు ననుసరించి, హిందూపురం మునిసిపల్ ఆవరణలో ఏ పరిస్థితిలో సైనా 50 మందికి మించి ప్రజల చేరరాదు. సభలు, పాఠశాలలు, వినోదప్రదర్శనలు, సినిమాలు అన్నీ నిషేధింపబడినవి. వేరొక వుత్తరువు ప్రకటింపబడువరకూ ఇది అమలులో వుంటుంది.

స్టెర్లింగ్ నిల్వల: షణ్ముగంశెట్టిగారి సూచన

న్యూయార్కు, ఆగస్టు 15: అంతర్జాతీయ బ్యాంక్ ఇండియాకు అవసరమైన డాలర్లను మొదట యీయవచ్చునని, అందుకు సెక్యూరిటీగా ఇండియా స్టెర్లింగ్ నిల్వలుండగలవని అంతేగాక తనఖాకై ఒకటవరకం ఆస్తిని ఇండియా చూపగలదనీ సూచిస్తూ సర్ షణ్ముగంశెట్టిగారు నేడొక ప్రకటనజేశారు. ఈ సూచనను బ్రిటన్ అంగీకరిస్తే అన్ని పక్షములకు సంతృప్తికరంగా సహకారం కుదురుతుందనీ, స్టెర్లింగ్ నిల్వలబాకీ తీరడానికై జరిగే చర్చల సందర్భంలో యీ ప్రతిపాదనను బ్రిటన్, ఇండియా దేశముల ప్రతినిధులు శ్రద్ధతో ఆలోచించెదరనీ షణ్ముగంశెట్టిగారు తెలియజేశారు.

సంతానం తప్పక కలుగును
మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం విన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా యేడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్"వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్షపెట్టింది.
ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7మోతాదులుండును.
వెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.
ఆర్డర్లను యీదిగువ అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 2 (2-69)
LADY DOCTOR, ZENANA DAWA KHANA, C. D. T. Post Box 34, DELHI.

జర్మనులు గాతిక్ శ్రేణివైపు తగ్గుచున్నారు

ఇటాలియన్ దేశభక్తులకు అలెగ్జాండరు సేనాని హితవు

లండన్, ఆగస్టు 14: ఇటాలియన్ దేశభక్తులకు జనరలు అలెగ్జాండరు కార్యాలయం నుండి యీ క్రింది సందేశం తెలుపబడినది మిత్రదేశాలవారి అధీనమున గల ఇటాలియను రేడియో యీదినం వెల్లడించెను. ఆ సందేశం యీ విధముగా కోరెను. జర్మను సైన్యాలు గాతిక్ దుర్గశ్రేణి వైపు తగ్గవలసి వస్తున్నది. మిత్రబలాలు శత్రువుపై పెద్ద ఎత్తుగా దెబ్బతీయటానికి ఆయత్త మగుచున్నవి. జర్మనులు తమ రక్షణలను దిట్టపరుచుకొనుటకు వీలులేకుండా చేయుటకు ఇటాలియను దేశభక్తులు ప్రయత్నించవలెను.

మిత్రసేనలు తమ స్థావరాలను బలపరుచుకొంటున్నవి

ఎంపోలి, ఫ్లారెన్సు పట్టణాలమధ్య ఆర్నోనది గట్టులలోయున్న శత్రు శేషమును హతమార్చుటకు న్యూజీలాండు సేనలు యిప్పుడు పోరాడుచున్నవి. వారు ఎంపోలీలో తమ స్థావరమును బలపరుచుకొనియున్నారు.

చర్చిల్ - మార్షల్ టిటో

లండను ఆగస్టు 14: బ్రిటిషు ప్రధాన మంత్రి చర్చిల్ ఇటలీలో మార్షల్ టిటో యుగోస్లావియా ప్రధానిగారితో మాట్లాడినానని అధికారిత్వాపెల్లడయినదని ఒక ప్రకటనద్వారా తెలుస్తున్నది. ఉభయపక్ష ప్రతినిధులు మనసువిప్పి మాట్లాడుకున్నారు. చర్చలు ఇంకా కొంతకాలం కొనసాగుతవి.

అష్టమసేన ఆర్నోనదినిదాటి ఫ్లారెన్సు ప్రధానభాగము చేరుకొన్నట్లు వార్త లేదు. ఏడ్రియాటిక రంగంలో ఇటాలియన్ పోలిష్ సైనికులు, ఫాంటోన్, ఉర్బినో, ఫాబ్రియానో అను స్థలములను వశపరుచుకొన్నారు.

అరెజ్జోవద్ద భారతీయ దళము గతమాసంలో 400 జర్మను సైనికులను ఖైదీలుగా పట్టుకొన్నారనీ, దాదాపు అంతమందిని హత మార్చారనీ అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి దెలుపుకున్నాడు. రాయిటరు.



మా డీలర్లు యివ్వవలసిన జవాబు
ఇండియా అంతటనూ ఫేవర్‌లూబా గడియారములకు గోడగడియారములకు యెంతో డిమాండు కలిగినది. అడపాదడపా లభించు కొద్ది సప్లయిలు తక్షణమే అయిపోవుచున్నవి. అందువల్ల మీ సమీపమునగల ఫేవర్‌లూబా డీలరు క్షమాపణతో తప్ప మీరు కోరిన గడియారం యివ్వలేనని చెప్పినందుకు అతన్ని నిందించకుడు. అతడు, మేము, ప్రజల అవసరములను తీర్చుటకు శాయశక్తులా ప్రయత్నింతుము. అయితే ప్రస్తుతం మాత్రం జవాబు "క్షమించండి—స్టాకులో లే"వని చెప్పవలసివస్తుంది.
ఫేవర్‌లూబా అండ్ కో, లిమిటెడ్., బొంబాయి & కలకత్తా.
FAVRE-LEUBA

WANTED

WANTED CANDIDATES FOR TRAINING for civil Railway jobs. Monthly Scholarship & Rail Fare. Apply with stamp to:—The Superintendent, Railway Training school, Ambala City,

అమ్మకము

మేము "W"మార్కు 2¼" సైజుగల రెండు రుపాయల్లరుకత్తులు డ 1-కి రు 15/-ల చొ॥న రెడిస్టాకునుంచి విక్రయించుచున్నాము. గాన ఆవుసరమున్నవారు యీక్రింది చిరునామాకు ఆర్డరు పంపగలందులకు యింద మూలముగా కోరుచున్నాము. ది సర్కార్సు లక్ష్మీ మిల్ స్టోర్సు కంపెనీ, లిమిటెడ్, బెజవాడ.

ప్రకటన

రేపల్లె తాలూకా భట్టిప్రోలు కాపు రస్తులు గార్లపాటి అమ్మయ్యగారి కుమారుడు నాగయ్య తెలియచేసే దేమనగా, నా పినతండ్రి లేటు గార్లపాటి సుబ్బారావు గారికి బెజవాడలో ఒక డాబాయున్నూ, యింకొక మేడయున్నూ, ఫ్యాక్టరీలలో షేర్లున్నూ ఇతర చరాస్తులు వుండియున్నవి. ఆయన 1933 సంవత్సరంలో చనిపోయినాడు. ఆయనభార్య రంగనాయకమ్మకు సదరాస్తి widow estate గా సంక్రమించినది. ఆయనకు యెట్టి రుణములు లేవు. రంగనాయకమ్మకుకూడా రుణములుగాని, ఆస్తిని అన్యాక్రాంతములు చేయవలసిన అవసరంగాని లేదు. కొంతకాలమునుంచి ఆక్రమంగా ఆస్తిని అన్యాక్రాంతము చేయుటకున్నూ, waste చేయుటకున్నూ ఆమె ప్రయత్నిస్తున్నది. అట్టి అన్యాక్రాంతములు వారసులను సన్నుబైందుచేయవని యిందుమూలముగా అందరికి తెలియచేయ తమయినది.

గార్లపాటి నాగయ్య.

నోటీసు

ఇందుమూలముగా ఎల్లరకు తెలియజేయునదేమనగా, నాభర్తగారైన పిల్లి అప్పలస్వామిగారు తన సోదరుడు పీరన్న సుమారు 25 సం॥రం క్రిందట విడిపోయి, అప్పట్లో కుటుంబఆస్తి ఏమీలేదు. దరిమిలా నా భర్త కమ్మరిపని చేసుకొని స్వయముగా సంపాదించిన డబ్బుతో 12 కుంచాల భూమిన్నూ, యిల్లున్నూ కొనుక్కున్నాము. దరిమిలా నా భర్తగారు 7 సం॥క్రిందట కాలచేసినారు. నాకు యిద్దరుకుమార్లు వున్నారు. పెద్దకుర్రవాడు పెంటయ్య 10 సం॥ నుండి మతిభ్రమతచే ఇంటికికూడా పరిగారాకుండా పిచ్చిప్రేలా పనులు ప్రేలుచూ తిరుగుచున్నాడు. నాచిన్నకుమార్డు పిల్లి పీర్రాజు మైనరు. నా పెద్దకుమారునిచే కొన్ని అక్రమ పత్రములు వ్రాయించుకొనవలెనని నామరిదిగారైన పిల్లి పీరన్నయున్నూ మరికొందరు యున్నూ ఆలోచించుచున్నట్లు తెలుస్తూ వుంది. గాన అట్టి అక్రమపత్రములుగా ప్రోనోట్లు గాని వ్రాయించుకొన్నయెడల మా ఆస్తివిషయ ఎట్టి బైయిందింగు కాదనియు, మాకు ఏవిధమైన తనఖాలు ప్రోనోట్లు లేవని తెల్పుచున్నాను. ఇట్లు,

గారి యన్తల్లి పిల్లి అప్పలమ్మనిశాని,
నందలాడ, రాజమండ్రి తా॥ తూ॥గో॥

ప్రకటన

ఇనుము, ఉక్కు — ధరలకంట్రోలు.

కంట్రోలు చేయబడిన యినుము, ఉక్కు రకములలో వ్యాపారము చేయువారు, కొనుగోలుదారులు 1944 జులై 18 పోర్టు సెంట్ జార్జి గెజెట్ పార్టు 1 లో 123-628 నోటీలయందు 92 నెం॥గా తిరిగి ప్రచురింపబడిన యిండియా గవర్నమెంటు వారి 1944 జూన్ 21-వ తేదీ నెం 801 రు నోటిఫికేషన్ చదువవలసినదిగా కోరబడుచున్నారు.

2. ఈ నోటిఫికేషన్ 1, 2 భాగములలోను, అనుబంధములలోను 1944 జులై 1 వ తేదీనుండి అమలులో నికవచ్చు క్రొత్త ధరలు, యెక్స్ట్రాలు మొదలైనవి తెలుపబడినవి.

3. ప్రాథమ్యాసర్లు, కంట్రోల్డు స్టాకు హోల్డరు తప్ప, మిగతా యావన్మంది 1944 జులై 1-వ తేదీనుండి విక్రయించే ధరల కంట్రోలు, నోటిఫికేషన్ 3-వ పార్టులో తెలియజేయబడినది. పార్టు 2 లోనున్ను అనుబంధము 2 లోనున్ను నిర్ణయించిన ధరలకంటె ప్రజలు హెచ్చుగా చెల్లింపవద్దని సలహా యివ్వడమైనది. సమీప మున గల కంట్రోల్డు స్టాకుహోల్డరుయొక్క ఆవరణకు అనగా, మదరాసు, విజయనగరము, పదిమైళ్లకేమీదూరమునకు లోపలనున్నవారు వస్తువులు రు 60/- ల వంతునయున్నూ అదనముగా రు 10/- ల వంతునయున్నూ అదనముగా చెల్లించవలెను.

4. పైన తెలిపిన నియమములకు విరుద్ధముగా యెవరైనను ప్రవర్తించినటు నియమము చేయబడినయెడల, అట్టి నేరములు దిగువ పంక్తిలో నేనివారికి తెలియజేయవలసినదిగా ప్రజలకు కోరబడినది.

202 203 } L. HENSHAW,
మాండలోరు. } కలెక్టరు ఎక్స్ఆఫిషియో ఇన్ఛార్జ్ అండ్
మదరాసు. } పీరు కంట్రోలరు, మద్రాసురిజ్యన్.

గంటల పంచాంగం

తారణ సం॥ శ్రావణ బ॥ త్రయో॥ 1944 సం॥ ఆగస్టు 16 బుధవారరం బు॥ త్ర రా 10-41 పున సా 5-26 వర్జ్యం రా 1-51 మొ 8-33 కు.

బు॥ చతుర్దశి ఆగస్టు17 గురువారరం గు॥ చతు రా 11-28 పుష్య సా 6-51 వర్జ్యంలేదు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ శ్రావణ బ॥ త్రయో॥ బుధవారము

ముందు జాగ్రత

తీవ్ర క్షామబాధకు లోనైన రాయలసీమ ఇప్పు డిప్పుడే మెల్లగా కోలుకుంటున్నది. కాని, ఇంతలోకొన్నికొన్నిచోట్ల కలరా, ప్లేగు మొదలైన అంటువ్యాధులు వ్యాపించుతూ వున్నట్టు మా విలేఖరు లంపిన వార్తలవల్ల తెలుస్తూ వుంది. అనంతపురం జిల్లా కదిరిలో కలరా చాలా ప్రబలి వుంటంచేత, ఆ పూరి ప్రజలలో దాదాపు మూడువంతులు వూరు విడిచి లేచిపోయినారనీ, కదిరికి 50 మైళ్ల దూరంలో వున్న మదనపల్లికి సైతం అనేకులు వచ్చిచేరుతున్నారనీ తెలుస్తున్నది. హిందూపురంలో ప్లేగు వ్యాధి చాలా దినాలుగా చెలరేగుతూ వుంది. ధర్మవరంలో నాలుగైదు రోజులక్రిందట అజ్ఞాతుడైన ఒక బాటసారి అకస్మాత్తుగా మరణించటంచేత ప్లేగుగాని, కలరాగాని ఈ మరణానికి కారణమై వుండవచ్చునని ధర్మవరం పౌరులు ఆందోళన పడుతున్నారు. దరిదాపులలో అంటువ్యాధులు ప్రబలినప్పుడు ప్రజలు భయ, సంశయాలకు లోనవటం సహజమే గదా!

రాయలసీమ జిల్లాలలోనేగాక, ఇటు సర్కారులందు గుంటూరులో కూడ ఇటీవల కలరా కొద్దిగా తలయెత్తినదనీ, గుంటూరు మ్యునిసిపల్ కమీషనరుగారున్నూ, ఆరోగ్యశాఖాధికారులున్నూ ఈ వ్యాధి వ్యాప్తికాకుండా తగిన చర్యలు పుచ్చుకుంటున్నారనీ తెలియవచ్చింది. జూలై 29-వ తేదితో అంతమైన వారం దినాల్లో మొత్తం చెన్నరాష్ట్రంలో అంతటా 495 మందికి కలరా తగిలినట్టూ, వారిలో 245 మంది మరణించినట్టూ ఆరోగ్యశాఖవారు ప్రకటిస్తున్నారు. అదే కాలంలో 819 మందికి స్ఫోటకం తగిలినట్టున్నూ, 170 మంది స్ఫోటకంవల్ల మరణించినట్టున్నూ, విశాఖజిల్లాలో కలరా అంటువ్యాధిగా వ్యాపించినట్టు కూడా ప్రభుత్వప్రకటన తెలియజేస్తున్నది. పైలెక్కలను బట్టి స్ఫోటకంకంటె కలరా వ్యాధి తగిలిన వారి సంఖ్య తక్కువైనప్పటికీ, స్ఫోటకం తగిలిన వారిలో నాలుగోవంతు మరణించగా, కలరా వ్యాధివల్ల సగం మంది చనిపోయినట్టు స్పష్టపడుతున్నది. కలరా వ్యాధియొక్క నివారణలో గాని, చికిత్సలో గాని ఆరోగ్యశాఖవారు ముందుగా తగినంత శ్రద్ధ వహించిన ఈ పరిస్థితి ఏర్పడి వుండకపోవచ్చు. కలరా వ్యాధి ప్రధానంగా నీటి సంబంధమైనవ్యాధి కాబట్టి పరిశుభ్రమగు నీరు ప్రజలకు సరఫరా అయ్యేటట్టు చూడటం ముఖ్యావసరం. పురపాలక సంఘాలు కల పెద్దపెద్ద బస్తీల కష్టసుఖాలనే ప్రభుత్వం వారు గమనించకుండావున్నప్పుడు గ్రామసీమలమాట పాటింపు కేరాదు.

ఏలూరు నీటి సరఫరా విషయమై పురపాలకసంఘసభలో ఈ మధ్య జరిగిన చర్చే ఇందుకు నిదర్శనం. రెండు మూడురోజులు అపరిశుభ్రమైన కాలువ నీరు సరాసరి పంపులద్వారా ప్రజలకు సప్లయి చేయబడిందని సభ్యులు చేసినఆరోపణలను కమిషనరుగారు అంగీకరిస్తూ, ఎర్రసీటిని విరిచేందుకు కావలసినంత పటిక స్టాకు లేదనిన్నీ, స్టాకుకొరకు ప్రభుత్వం వారికి టెలిగ్రాము లిచ్చినప్పటికీ, సకాలంలో సరఫరా కాలేదనీ సమాధానం చెప్పారు. ప్రజల ఆయురారోగ్యాలకు ఉత్తరవాదులైన ప్రభుత్వంవారిట్టి ఉదాసీనతను ప్రదర్శించడం మిక్కిలి శోచనీయం. కలరా అంటువ్యాధిగా వ్యాపించకుండా, ముందే తగినంత జాగ్రత్త వహించటం మొదటిపని. వచ్చిన తరువాత, వెంటనే ఆరోగ్యశాఖోద్యోగులు నాయాప్రాంతాలకు పంపి, ఉత్తమ చికిత్సావిధానాలను అవలంబించడం రెండవది. అధికారులీ విషయంలో అప్రమత్తులై వుండి, ఇతర ప్రాంతాల కెక్కడికిన్నీ ఈ వ్యాధి వ్యాప్తికాకుండా తగుమైన కట్టుదిట్టాలు చేస్తారని నమ్ముతున్నాము.

బర్మా సరిహద్దులో మిత్రపురోగమనం

క్యాండీ, ఆగస్టు 14: నేటి ఆగ్నేయ ఆసియా యుద్ధకార్యాలయ ప్రకటన యిలా దెలిపెను: టిడ్డిం రోడ్డు కాబాలాయ రంగాలలో మనసేనలు స్వల్ప శత్రు ప్రతిఘటనను ఎదుర్కొంటూ మరికొంత పురోగమించెను. మిట్కినా దక్షిణంలో శత్రుయుద్ధ కచిన్ దళాలు కాజూ అను గ్రామమందును అక్కడి పడమటను తమ స్థావరములను బలపరుచుకొన్నారు. టాంగ్గీ ప్రాంతంలో ఒక మిత్రపదాతిదళము అక్కడికి నైరుతిగా 5 మైళ్ల దూరమున గల మింగాన్ అను రైల్వే స్టేషను చేరుకొన్నది. వానలు ఎక్కువగా కురుస్తున్నప్పటికీ మిత్రవిమానాలు అరకాన్ చిండ్విన్ కాబా ప్రాంతాలపై దాడులు సాగించెను. అమెరికా విమానాలు టాంగ్గినుండి హాపిక్, ఇరాడానుండి మాండలేలకు గల రైలుమార్గములను జయప్రదముగా బాంబు చేసెను. ఒక మిత్రవిమానం తప్పిపోయెను. (అ ప్రె.)

రెక్కల బాంబులవల్ల నష్టాలు

వాషింగుటను, ఆగస్టు 13: నేటి దినం వాషింగుటనుకు తిరిగివచ్చిన బ్రిటిష్ రాయబార హోలిఫాక్సు ప్రభువుగారు ఇంగ్లాండులో రెక్కల బాంబులవల్ల కలుగుచున్న నష్టముగూర్చి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచు సగటున గంటకు 700 ఇండ్లు ఈ రెక్కల బాంబులవల్ల ధ్వంసమగుచున్నవనిరి. ఇట్టి క్లిష్టపరిస్థితులలో లండను ప్రజలు ప్రకటించుచున్న మనఃస్థయిర్యమును ప్రభువుగారు ప్రశంసించిరి.

జర్మని నేనానిని హత్యచేయు ప్రయత్నము

జూరిచ్, ఆగస్టు 13: బాల్కను రాజ్యాలలో జర్మని సేనానిగ యున్న జెనరలు మాక్సిమిలియన్ లీబిస్ గారిని చంపుటకై ఒక నాజీ సైనికుడు సంకల్పించుకొని ఆగనిపై తుపాకి ప్రేల్చెననియు, తుపాకి గొంతు గురితప్పుటచే లీబిస్ గారికి గాయములు తగిలినవనియు వెల్లడైనది నుండి వచ్చినవార్తలవల్ల తెలియుచున్నది.

దండయాత్ర వెడలకనే జపానును ఓడించవచ్చును

న్యూయార్కు, ఆగస్టు 14: దండయాత్ర లేకయే జపానును ఓడించుట సాధ్యమని తాను విశ్వసించుచున్నట్లు అడ్మిరలు చెస్టరు నిమిట్జుగారు అభిప్రాయము వెల్లడించారని పెరల్ హార్బరునుండి ఆసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి వార్త దెలుపుచున్నది. జపాను దండయాత్ర అవసరమని తాను అనుకోవటం లేదనీ, అయినా శాంతిస్థాపనకోసరం జపాను ఆక్రమణ అవసరమనిమాత్రం తన నమ్మకమని నిమిట్జుగారు అన్నారట.

'బ్రిటిష్‌సామ్రాజ్యప్రాబల్యకాంక్షవిపరీతం'

'సండేపిక్టోరియల్'లో జార్జిబెర్నార్డ్‌షా వ్యాఖ్యానం

లండన్, ఆగస్టు 14: బ్రిటిషు సామ్రాజ్యంకంటె ఆధిపత్యంకోసం అహర్నిశం ప్రాకులాడే రాజ్యం ప్రపంచంలో మరొకటి లేదనీ జర్మనీని సర్వనాశనం చేస్తామనడం అర్థంలేని మాటనీ 'సండే పిక్టోరియల్' కిచ్చిన ఒక సందేశంలో జార్జి బెర్నార్డ్‌షా ప్రకటిస్తున్నాడు. జర్మనీకి ప్రాబల్య కాంక్ష మిక్కుటం అని సర్వసాధారణంగా అంగీకృతమే కదా? దానిని అణచివేయవలెనని మీరూ అంగీకరిస్తారా? అన్న ప్రశ్నకు సమాధానంగా బెర్నార్డ్‌షా పై విధంగా తెలియజేశాడు. "అంతే కాదు. బ్రిటిషుసామ్రాజ్యం అనే దానికి బదులుగా కామన్వెల్త్ అనేమాట పలకవలసివచ్చినపుడు చర్చిల్ గొంతుకలో ఏమో పట్టేసినట్లుంటుంది!" అని కూడా ఆయన వ్యాఖ్యానించాడు.

రెండవ ప్రశ్న: "జర్మనీ బేషరతుగా లొంగిపోతే, అత్యాచారములు చేయని నాజీలను జర్మనీ తాత్కాలిక ప్రభుత్వంలో వుండనీయవచ్చునా?"

బెర్నార్డ్‌షా: "ఏం ప్రశ్న వేశావయ్యా? బేషరతుగా లొంగదీయడంతో ఆరంభం కావడ మెందుకు? కడకు రాజీగా లొంగుబాటు జరిపించుకోవడ మెందుకు? నాజీ అంటే ఏమని మీ అభిప్రాయము? నేషనల్ సోషలిజం అనే దానికి సంక్షిప్తపదం నాజీజం. అంతేగాని నియంత హిట్లరుకు సంబంధించిన ప్రతిదీ నాజీ వ్యవహారంగా పరిగణించడం సబబు గాదు.



నిజానికి నేషనల్ సోషలిజం (జాతీయ సామాజిక వాదం), కమ్యూనిజం అంశవు లనేకం లేనిది ఆధునిక ప్రభుత్వమేదీ ఒక వారంరోజు లైనా నిల్చి వుండలేదు. నాజీ సిద్ధాంతాలకు, మిత్రమండలి ఆశయాలకు నీ వనుకునేటంత భేదంలేదు. మనమంతా ఈ రోజులలో ఇంచుమించు నేషనల్ సోషలిస్టులమే

"ఇక అత్యాచారాల విషయం. యుద్ధగతికి ఇది వర్తించదు. యుద్ధాశయాలు ఎంత గొప్పవైనప్పటికీ (ఉదాత్తత, దేశభక్తి, పరోపకారదీక్షతో కూడినవైనప్పటికీ) యుద్ధచర్యలు రణనీతిమాత్రం అట్టివి కావు. యుద్ధసమయంలో పరస్పర ప్రతీకారం తనుసేమోకాని శాంతిసమయంలో అది కేవలం అపాయకరం. అది శాంతి సమాజేశానికి అత్యంత భంగకరం."

భారత ప్రతిష్ఠంభనా పరిష్కారావశ్యకత

రూజ్‌వెల్ట్‌కు విలియం ఫిలిప్స్‌గారి హెచ్చరిక

"భారతదేశంలోని స్థితిగతులతో మనపనిమిత్తంలేదని బ్రిటిషువారు చెప్పుచున్న వాదధోరణికి గనుక మీరు అంగీకరిస్తే, కోట్లకొలదిగా ఉన్న దాస్యదేశప్రజలలో లోలోపలనే రగుల్కొని విజృంభింపబోయే నైరాశ్యంవల్లను, దైన్యంవల్లను, విషాదంవల్లను, శ్వేతజాతి విద్వేషభావాలవల్లను దేశంలో కలుగగల ప్రమాదకర దుష్ఫలితాలకు అమెరికనులమైన మనము తయారుపడవలసివుంటుంది." అంటూ ప్రెసిడెంటు రూజ్వెల్టు ప్రతినిధిగా ఇండియాలో వుంటూవున్న విల్లియం ఫిలిప్సు రూజ్వెల్టుకు పంపిన రిపోర్టులో ఆయనను గట్టిగా హెచ్చరించినాడు. ఆ రిపోర్టులో ఫిలిప్సు ఈ అంశాన్నే విశదీకరిస్తూ ఈ క్రింది విషయాలనుకూడా ప్రెసిడెంటు రూజ్వెల్టు దివ్యచిత్తానికి విన్నవించుకొన్నాడు:

"బర్మా, జపానుదేశాలపై మనము చేయబూనుకొన్న ప్రాచ్యయుద్ధతంత్ర నిర్వహణంలో హిందూదేశము మనపాలిటికి ఒక అత్యంత ప్రధానమైన రంగస్థలంగా ఉన్నదన్న అంశాన్ని ఒప్పుకొన్నాకూడా భారతదేశం మన విషయంలో చాలా సానుభూతిలేనే ఉన్నదిగాని ఉదాసీనంగానూ, ఉపేక్షగానూ, ద్వేషపూరితంగానూ మాత్రం లేదు. ఈ విషయం చాలా ముఖ్యమైన విషయం. ఈ యుద్ధతంత్ర నిర్వహణంలో బ్రిటిషువారు మనకు ఏదో లాంఛనార్థమయిన సహాయం తప్పితే అంతకంటె ఎక్కువ సహాయం చేసి మనకేదో ద్రవ్యితల కెత్తుతారనుకోవడానికి లక్షణాలేవీ కనిపించడం లేదు. కాబట్టి, భారతదేశంలోని మన రంగస్థలాన్ని ఆవరించియున్న పరిస్థితులే మనకు ప్రాణపదాలయి యున్నవి.

యుద్ధంచేస్తున్నారంటే చేస్తున్నారు

"భారతదేశప్రజలు ఈ యుద్ధంలోకి దిగి యుద్ధం చేస్తున్నారంటే చేస్తున్నారనుకోవలసిందే. అది మాటవరసకే. ప్రభుత్వనిర్వహణ విషయంలో తమకు వలసటదిగాని, నార్వరలుగాని ఏవీలేవనీ, యుద్ధంచేసి తాము సాధింపవలసినది కూడా ఏమీలేదనీ భారతీయుల మనస్సులలో దాగా ఆడుకున్నది. మిత్రరాజ్యాల వారు పదే పదే చిలుకపలుకులుగా పలుకుచూ ఉద్ఘోషిస్తూవున్న యుద్ధలక్ష్యాలు తమ కెంత మాత్రమూ అనువర్తించడంలేదని వారు దృఢంగా విశ్వసిస్తున్నారు.

సైన్యంలో చేరినారంటే పొట్టకూటికి మాత్రమే

"అట్లాంటిక్ ప్రణాళిక భారతదేశానికి అన్వయించదని బ్రిటిషుప్రధానమంత్రి నిష్కర్షగా చెప్పివేసినారు. భారతసైన్యంలో చేరిన వారందరూ పొట్టకూటికోసం ద్రవ్యాపేక్షతో చేరినవారే. భారతీయసైనికోద్యోగులు ఎంతమాత్రం గుండెదిటవుతో పనిచేస్తున్నదీ, ఎంతమాత్రం మనఃపూర్తిగా పనిచేస్తున్నదీ జనరల్ స్టిల్వెల్ వెల్లడింపనే వెల్లడించినారు. యుద్ధంపట్లప్రజాభిప్రాయంఅంతకంటె కనాకష్టంగా ఉన్నది. క్షామబాధలూ, జీవితవ్యయాధిక్యమూ రోజురోజుకూ అలవికాకుండా చెలరేగిపోవుచుండటంతో ప్రజలలో నిర్వికారత, ఔదాసీన్యమూ, ద్వేషమూ కూడా అంతకంతకు చెలరేగిపోతున్నవి. కాని, పరమార్థ విషయంలో మాత్రం అందరూ ఏకాభిప్రాయంతోనే వున్నారు. శాశ్వతమైన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు—ఇవే వారి ఏకైక పరమార్థమూ, ఏకైక లక్ష్యమున్నూ. ఎప్పుడో చేసుకొన్న దురదృష్టకారణంగా మనమున్ను ఒక దూరప్రదేశానివచ్చిన ఈ విషమపరిస్థితికి విరుగుడుమందు ఒక్కటే ఒకటి కనిపిస్తున్నది. యుద్ధంపట్ల ప్రజలలో వ్యాపించియున్న అభిప్రాయాన్ని మార్చడమూ; వారు దాధ్యతాధికారాలను నిర్వహింపవలెననే మనము కోరుకున్నట్లూ, వా రేయే సౌకర్యాలు కోరుతారో వాటినన్నిటినీ మనఃపూర్తిగా ఇవ్వడానికి మనము సిద్ధంగా ఉన్నట్లూ వారిని నమ్మింపజేయడము—ఇదే ఆ విరుగుడుమందు. దేశీయస్థితిగతులలో ఇటువంటి అభివృద్ధి పొడసూపడానికి రాజకీయవ్యవహారాలు అడ్డుతగులుతున్నవి.

ఇంతకంటె సుసమయం రాబోదు

"భవిష్యత్తులో రాబోతూవున్న తమ స్వాతంత్ర్యం విషయమై దృఢమైన విశ్వాసాన్ని పునస్థాపితం చెయ్యడానికి ఇంతకంటె సుసమయం వేరే రాబోదు. భారతదేశ స్థితిగతులతో మనపనిమిత్తం లేదని బ్రిటిషువారు చెప్పుచున్న వాదధోరణికి గనుక మీరు అంగీకరిస్తే, కోట్లకొలదిగా ఉన్న దాస్యదేశప్రజలలో లోలోపలనే రగుల్కొని విజృంభింపబోయేనైరాశ్యంవల్లను, నిర్వేదంవల్లను, నిరుత్సాహమైన విషాదంవల్లను, శ్వేతజాతి విద్వేషభావాలవల్లను కలిగే ప్రమాదకర దుష్ఫలితాలకు అమెరికనులమయిన మనము సిద్ధపడవలసి వుంటుంది. ఈ యుద్ధము కేవలము ఫాసిజం- సామ్రాజ్యవాదాల మధ్య జరుగుచున్న యుద్ధంమాత్రమే నని వారు భావిస్తున్నారు. ఈ స్థితిలో బ్రిటిషువారు కాస్త ఔదార్యదృష్టి కనబరిస్తే వాతావరణం కొంచెము కొంచెము మారడానికి అవకాశమేర్పడుచుంది. జపానుమీద మనము తలపెట్టిన ప్రహ్మాండయుద్ధంలో భారతీయుల ప్రోత్సాహం తప్పక లభించడానికి కూడా వీలుంటుంది. ఈఆంగ్లో-అమెరికను సాహచర్యాన్ని అవసమ్యకాలలో పారజూస్తున్న చైనీయులను కూడ వారు కేవలమూ ఒక సుఖతర ప్రపంచంకోసమే పోరాడుచున్నారని గట్టిగా నమ్మింపజేయవలసివున్నది." ('పీపిల్సువాల్')

'చిరాకేగాని, చిరునగవు కనిపించలేదు'

బొంబాయి, ఆగస్టు 13: కడచిన 12 సంవత్సరములనుండి నిరంతరాయంగా అఖిలభారత ముస్లింలీగు అధ్యక్షులుగనున్న జిన్నాగారు మొన్నటిదినం బొంబాయికి వచ్చినప్పుడు వారికి రాజోచితమగు గొప్ప స్వాగతం ఇవ్వబడెను. వీరు బొంబాయినుండి బయలుదేరి 7 నెలలైనది. ఈ సందర్భంలో కొన్ని విచిత్రాలు విశేషాలు కూడ జరిగాయి.

కొంతమంది కమ్యూనిస్టులుకూడ ఈ స్వాగతంలో పాల్గొనారని. జిన్నాగారు బండి దిగగానే ఒకకమ్యూనిస్టుయువకుడు పూలదండగా వారిపద్దరు పెట్టి కరస్పర్శకై చేయిచాపెను. ఉత్సాహముతో జిన్నా తనను ఆదరించునని ఇతడు తలచెను కాబోలు. ఇది సమయం కాదు అని నూచించు విధమున జిన్నాగారు ఈ యువకుని ఎడల నిరాదరణచూపెను. అతడు చిన్నబోయి జారుకొనెను. ఇతనితోపాటు గుంపులో ఎగురుచున్న కమ్యూనిస్టు పతాకలు ఒకటొకటిగ మాయమయ్యెను. కమ్యూనిస్టు పార్టీవారు ఈ విషయమై ఇండియా ప్రభుత్వపు హోంమెంబరుకు ఎట్టి రిజోర్టు పంపెదరో చూడవలసియున్నది.

మార్గమధ్యంలో పెక్కుచోట్ల పలువురు జిన్నాగారి మెడలో పూలమాలలను వేయ ప్రయత్నించిరి. కాని అందులకు వారెంతమాత్రం ఒప్పుకోలేదు. ఇటీవల జిన్నాగారు పాకిస్థానుసరిహద్దులలో చేరిన శ్రీనగరు, లాహోరు నగరములలో పర్యటన మొనర్చినప్పుడు ఎవ్వరును వారికి పూలమాల లర్పింపలేదు. పాకిస్థానులో పూలమాల లివ్వబడనప్పుడు హిందూస్థాన్‌లో మనకు పట్టని జిన్నాగారు అభిప్రాయపడిరి గాబోలు! పూలమాలలను తెచ్చినవారి నందరిని వాటిని కారులో వేయమని మాత్రం నిర్లక్ష్యభావంతో సంజ్ఞ చేయుచుండిరి. ఈ విధంగా వారు రెండు గంటల కాలం పూలమాలలతో నిండిన బండిలో కూర్చుండిరి గాని త్వరలో ఇల్లు చేరుకొను విషయమై ఆతుర పడుచుండిరి.

బండిలో తనపక్కను బొంబాయి రాష్ట్ర ముస్లింలీగు నాయకుడు చౌధరిగారు కూర్చొనియుండిరి. తననాయకుని సంతృప్తిపరచుటకై బ్రహ్మాండమగు స్వాగతపు టేర్పాటులు వీరు గావించియుండిరి గాని జిన్నాగారి ముఖములో ఎంతసేపు చిరాకేగాని చిరునగవు కనుపింపలేదు. తుదకు ముస్లింలీగు కార్యాలయం చేరిన తర్వాత ఉరుదూలో మాట్లాడుచు గాంధిగారితో తాను త్వరలో సంభాషించు విషయమునూర్చి జిన్నాగారు ప్రస్తావించిరి.

ప్రత్తిమార్కెటు మూత

బొంబాయి, ఆగస్టు 15: నేడుబొంబాయి ప్రత్తిమార్కెట్టు వ్యాపారము లేదు.

చేనేతకు నూలుకొరత

ఉత్పత్తిలేకకాదు కంట్రోలు ఉత్తరువే కారణం

మదరాసు, ఆగస్టు 15: చెన్నరాష్ట్రమునందు నూలు సప్లయితగ్గుట నూలు ఉత్పత్తి తగ్గుటవలన కాదనియు, కంట్రోలు ఉత్తరువులో 18 ఎక్లాజు అనులు జరుపుటవల్ల ననియు, అధికారవర్గములందు విచారించగ తెలియుచున్నది. ఈ క్లాజు ప్రకారం 1940 41-42 సం॥ లందు వ్యాపారస్తులకు మాత్రమే, ఆకాలమునందు వారి వ్యాపార సంఖ్యలను బట్టి కోటాలు నిర్ణయించి నూలువస్త్రముల ఉత్పత్తిదారులు పంపాలని విధించబడెను. సంఖ్యలన్నీ సేకరించి కోటాలు నిర్ణయించుటకు కొంతకాలం పట్టును. ఆ పని పూర్తికాకుండ నూలు పంపుటకు వీలు లేదు. కనుక, నూలు పంపకం నిలిచిపోయింది. ఈ క్లిష్టత తొలగించుటకు కమిషనరు వెంకటేశ్వరనుగారు యీ మధ్య నిర్ణయించిన ఏర్పాటు యిదివరకే యీ పత్రికలో ప్రకటింపబడినది. దానివల్ల కొంత యిబ్బంది తొలగునని యెంచబడుచున్నది.

ఇండియా టెక్స్టయిలు కమిషనరు ఆహ్వానంపై వెంకటేశ్వరనుగారు ప్రస్తుతం బొంబాయిపోయి యున్నారి ఒక వారంపైగా అక్కడ యీ విషయమై యితర విషయముల గూర్చి చర్చింతురు.

ఉద్యోగుల మార్పులు

రా. బ. డి మహంతిగారికి ఆగస్టు 8 నుండి మరో 2 నెలల సెలవొసగబడెను.

స్థానిక వార్తలు

కార్పొరేషనుకి గ్రాంటు

మదరాసు, ఆగస్టు 15: మదరాసు కార్పొరేషనువారికి టోలుగేటు సమ్మల ముదరాక్రింద ప్రభుత్వంవారిచ్చిన గ్రాంటు రూ 2,23,683-12-0 లను విమానదాడి రక్షణ కార్యాలకును, కరువుభత్యాలు ఎక్కువ చేయుటకును వినియోగింప, ప్రభుత్వంవారు అనుమతించిరి.

కేసు ఉపసంహరణ

(అక్బరాలీ అనునతను 22-10-43 తేదీన మద్రాసు ట్రేడింగ్ కంపెనీ తరపున రూ 187-7-6 చెక్కును మోసపుచ్చి డబ్బు చేసుకొనెను అరోపణపై న్యా॥ లక్ష్మణరావుగారి ఎదుటవచ్చిన సెమన్సు కేసులో మొదటిసాక్షుల విచారణానంతరం కేసు ఉపసంహరించుకొనబడెను.

20 పౌనులవస్త్రాలు వెంట తీసుకపోవచ్చు

నూలు వస్త్రాలు, 20 పౌనులకు మించకుండా క్రొత్తవి వెంట సామానులో ప్రయాణీకులు తీసుకపోవచ్చునని ఇండియా ప్రభుత్వంవారు కంట్రోలు ఉత్తరువులను సవరించుచు ప్రకటించిరి.

మిలిటరీ ప్రమాదాలు

నిన్నను మదరాసులోను, చేరువనుమిలిటరీలారీ ప్రమాదములందు పలువురు గాయపడిరి.

గ్రాండుట్రంకు వెస్టురోడ్డుపై మద్రాసు చేరువ నొక గ్రామంవద్ద ఒక మిలిటరీలారీ బస్సుతో ఢీకొని కండక్టరు 4 గురు ప్రయాణీకులకు గాయములయ్యెను.

పెరంబూరు వద్ద జోసెఫ్ అను 12 సం॥ బాలుడు కన్నమ్మ అను స్త్రీ గాయపడిరి.

పూనమల్లి హైరోడునందు 25 సం॥ స్త్రీ మోటారుచే త్రోసివేయ బడెను. ఈ రోడుపైనే మరరెండు ప్రమాదాలయినవి. అందరు ఆస్పత్రిలో చికిత్స చేయబడిరి.

ఆగస్టు 11 తేదీతో అంతమయ్యే వారమునందు మదరాసునగరంలో రోడుప్రమాదాలు 36 జరిగెను. అందు యిద్దరు చనిపోయి 19 గురు గాయపడిరి. రెండుప్రమాదాలు రాత్రి, మిగిలినవి పగలు జరిగినవి.

ధాన్యరవాణా అనుమతులు

ఆహారధాన్యాల రవాణా అనుమతులు కృష్ణాజిల్లాలో గ్రామీణ మువుమెంటు ఆఫీసరుగాని, జి.పి.ఓ. ఆఫీసు అక్కౌంటెంటుగాని, గుంటూరు జిల్లాలో తెనాలి యందున్న మువుమెంటు ఆఫీసరుగాని, అక్కౌంటెంటుగాని.

నెల్లూరు జిల్లాలో తెనాలి మువుమెంటు ఆఫీసరుకాని, నెల్లూరు డిప్టీ తాశీల్దారుగాని యివ్వవచ్చునని, సివిలు సప్లయిసు కమీషనరుగారు నిబంధనలను సవరించుచు ప్రకటించిరి.

రోడ్లకు గ్రాంటులు

మదరాసు, ఆగస్టు 15: రోడ్లు వంతెనల పనులకై ఉత్తర విశాఖపట్టాకు రు. 8037 అనంతపూరు జిల్లాకు రు. 23,000 గ్రాంటులను జిల్లాబోర్డులకు ప్రభుత్వంవారు ఒసంగిరి.

ప్రకాశ సంగీతసభ ప్రారంభోత్సవం సెంటు మేరీకాలేజులో 18 వ తేదీ. అధ్యక్షేటు జనరలు పి. వి. రాజమన్నారుగారి చే జరుపబడెను.

కస్తూరిబా ఆంధ్రనిధి

కాకినాడలో కళావంతుల సభయందు శ్రీమతి దుర్గాబాయిగారు పైనిధి కార్యదర్శిని 9 వ తేదీన ఉపన్యసించినపుడు స్త్రీలు రూ 300 చందా వసూలు చేసిరి. కాకినాడ వాణిజ్యసంఘసభ 10 వ తేదీన సభ చేసి, నిధి వసూలు చేయుటకు ఒక ఉపసంఘమును నియమించిరి. డి॥ బి॥ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తిగారు అధ్యక్షులు, శ్రీ పాద రామయ్యగారు కార్యదర్శులు. రూ 25,000 వర్తకులవద్ద నుండి వసూలు చేయుటకు నిశ్

శుభవార్తలు

కృష్ణాజిల్లా నూజివీడు తాలూకా శ్రీ శోభనాచలస్వామివారి సన్నిధులందు దివ్యస్థల అర్చకత్వమునకు అర్హతలు గల యిద్దరు బ్రాహ్మణులకు ఖాళీపుస్థానములు గలవు. రాదలచినవారు వెంటనే వచ్చి మాట్లాడుకొనవలెను.

కొవ్వలి కాశీవిశ్వనాథం,
ఎక్జిక్యూటివు ఆఫీసరు, ఆగిరిపల్లి దేవస్థానం.

లకోట్టా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీళ్లువేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీసీళ్ల కవరుసహా పంపుటకు రు1/12/- నవగ్రహ వశీకరణయంత్రము రు. 3-8-0 లు. పండిత సేమాని సోమేశం శర్మ, కాకినాడ.

ఉచిత సలహా

పండిత ఇ. ఎస్. గోపన్

ఎల్లవిధములైన దీర్ఘవ్యాధులకు చికిత్సచేయుదురు.

గోపన్ కాయసిద్ధి మకరధ్వజము బ్రహ్మ బలము, ధాతుపుష్టి సజీవత్వమునకు వుపయోగించుడు.

టమిల్‌నాడు ఆయుర్వేదిక్ ఫార్మసీ, లిమిటెడ్.
తిరుపాలపెట్టై 278,
ఎగ్మూరు :: మద్రాసు

నెరసిన వెంట్రుకలకు పరమౌషధము
KALA TEL (Regd.)
కాలా తేల్ (రిజిస్టర్డు)
భారతీయ వనౌషధులతో శాస్త్రీయపద్ధతులమీద చేయబడినది. తెల్ల వెంట్రుకలను సరిచేయగల వుత్తమ ఔషధము. క్రమంగా వాడితే చుడుళ్ళనుంచీ నల్లని క్రొత్తవెంట్రుకలు యెదుగుతవి. ప్రమాదకరమైన రసాయనికము లేవీ లేవు. వెంట్రుకలను రాలకుండా చేస్తుంది. సీసా 1-8 రు. 2-0-0 మాత్రమే పోస్టేజి వేరు. వర్తకు లందరివద్దను కెమిస్టులవద్దను దొరకును. ఆ బులు ఇంగ్లీసులో వ్రాయుము.

సోల్ డిస్ట్రిబ్యూటర్స్:
ఢిల్లీ కెమికల్ అండ్ పెర్ఫ్యూమరీ వర్క్స్,
సుత్తార్‌మండీ, లాహోర్.

సిప్రా

వెజిటబుల్ టాయిలెట్ సబ్బు

దీని మృదువైన నురుగు, సుగంధము, ఇందులో చేరిన వస్తువులయొక్క పరిశుద్ధత చర్మమును అతి కోమలముగా నుంచును.
సుకుమార మైన చర్మముగల గూడ వాడినచేందు

BENGAL CHEMICAL
CALCUTTA : : BOMBAY.
ఏజెంట్లు: ఎస్. దేశాయ్ గాండర్ & కో.,
41, బందర్ వీధి, మద్రాసు.

Want Blossom-White Teeth ?

Use DENTOXYL Tooth Paste. It whitens the teeth, strengthens the gums, refreshes the mouth and sweetens the breath.

DENTOXYL TOOTH PASTE



SOLD AT ALL CHEMISTS.
THE DENTOXYL CO., Sadar, KARACHI.

పో. బా. 3116 యునైటెడ్ ఫిజిక్స్ లిమిటెడ్, బొంబాయి. (ఆంధ్రదేశస్థులు)
ట్యూబు 1-8 రు 1/-వంతున అన్నిస్టోర్లలో దొరకును.

లివర్‌టోన్
పిల్లల కడుపులో పిల్లవాపును

ఎలమంచిలిలో బియ్యం రేషనింగు

ఆగస్టు 11: స్థానిక పంచాయితీబోర్డు ఏరియాలో మనిషికి 20 తులములు పావుశేరు చొ॥న రోజు 1 కి రేషనింగు ప్రవేశపెట్టుటనుగూర్చి నిన్నటిదినము శ్రీ సేమాని సత్యనారాయణగారి యాజమాన్యమున జరిగిన పంచాయితీబోర్డు అవసర సమావేశమునందు, బోర్డు ఏరియాలో రేషనింగు ప్రవేశపెట్టవచ్చునని యు, కాని వ్యక్తికి 1కి రోజుకు పావుశేరు యూనిట్‌కు బదులుగా అర్ధశేరున్నూ, మైనర్లకు పావుశేరున్నూ, కార్మికజనమునకు మాత్రము గంటి, చోడి వగైరా సహితము బియ్యము 5 అరసోలలు చొప్పునను యివ్వవలసినదనియు, అంతేగాని ప్రభుత్వమువారు సూచించిన ప్రతిమనిషికి రోజుకు పావుశేరు చొప్పుననే యిచ్చేయెడల చాలకలవరము జరుగుననియు, యిందు విషయమై జిల్లా కలెక్టరువారికి తెలియపర్చుటకు గాను బోర్డు అధ్యక్షులగు శ్రీ పీరుగంటి సోమసుందరం (వకీలు), శ్రీ దిగువపర్తి రామస్వామి, ఎమ్. ఎల్. ఎ. గార్లను రాయబార మంపుటకుగాను ఏకగ్రీవముగా తీర్మానించడమైనది.

బోర్డుఏరియాలో జనాభా తీసికొనుట పూర్తి అయినది. గవర్నమెంటు లోకల్ ఫండు ఉద్యోగస్తులకు మాత్రము మనిషి 1 కి రోజుకు ½ శేరు యిచ్చెదరనియు రూఢిగా తెలియుచున్నది.

ఇంజనీరు బదిలీ

పాలకొల్లు, ఆగస్టు 11: స్థానిక మున్సిపల్ ఆఫీసులో ఇంజనీరుగా పనిచేయుచున్న శ్రీ పి కృష్ణమూర్తిగారిని కడప బదిలీచేసిన సందర్భమున పురపాలకసంఘ ప్రత్యేక సమావేశము నిన్న సాయంత్రం జరుపబడి యీ మున్సిపాలిటీలో శ్రీ కృష్ణమూర్తిగారు కొద్దికాలము మాత్రమే పనిచేసినను వారిసేవను ప్రశంసిస్తూ తీర్మానించిరి.

హైస్కూలులో అల్పాహారవిందు

ఇదివరలో స్థానిక హైస్కూలు భవనమునకు శంకుస్థాపన మహోత్సవము జరిపి, భవన నిర్మాణము పూర్తి అయిన తరువాతను తిరిగి జిల్లాకలెక్టరుగా వచ్చిన రావుబహదూర్ టి. ఎస్. రాజమన్యుగారు యిక్కడకు విచ్చేసిన సందర్భమున వారి గౌరవార్థము హైస్కూలు భవనమునందు నిన్న సాయంత్రం మున్సిపల్ చైరుమన్‌గారగు శ్రీ బోళ్ల వెంకటసుబ్బారావుగారు అల్పాహారవిందు దొసగిరి. ఉద్యోగస్థులు, వర్తకులు, పురప్రముఖులు దాదాపు 150మంది పాల్గొనిరి.

ప్రభుత్వధాన్య సమీకరణము

రైతు అవసరాలు గమనించవలెను

అనంతపురం, ఆగస్టు 11: 9-8 44 తేదీ సాయంత్రం అనంతపురంజిల్లా క్షామ నివారణ సంఘ కార్యవర్గము సమావేశమయ్యెను. ఆడిటు రిపోర్టు రికార్డు పేరిన తర్వాత ప్రభుత్వమువారు అకస్మాత్తుగా చుండు ధాన్యసమీకరణ విధానమునుగురించి తీవ్రంగా చర్చించి క్రింది సలహాలతో తీర్మానము చేసిరి.

(1) ఇప్పుడున్న ఆర్డరులో 10 ఎకరాలకుపైన ఉన్న రైతులందరూ ఎకరాకు ఒక ఇంపీరియల్ మణుకు ధాన్యము ఇవ్వవలెనని ఉన్నది. ఈజిల్లాలో పంట చాలా తక్కువ గనుక 10 ఎకరాలను 15 ఎకరాలకు హెచ్చించవలెను.

(2) ఎకరాకు ఇంతయని నిర్ణయించుటవల్ల అయాకుటుంబాలకు కావలసిన ధాన్యమెంతో, ఎంత మిగులునో నిర్ధారణ చేయకపోతే వీలుండదు. కొన్ని కుటుంబాలలో ఎక్కువమంది కొన్నిటిలో తక్కువమంది ఉందురు. కాబట్టి కుటుంబపు లెక్కలు తీసికొని మిగిలినదే సేకరించవలెను.

(3) ముందు సంవత్సరం ధాన్యము అయిపోయి యుండినచో ఈ సంవత్సరం రెండుమణుగులు ఇవ్వవలెనని ఉన్నది. ఇది నాలకట్టను. పోయిన సంవత్సరం పంటలే తక్కువ. అంతకుముందు సంవత్సరం కరువు. ఈ తూరి పంటలోనే రెండు మణుగులు ఇచ్చుట కు చాలదు కాబట్టి ఈ నిబంధన రద్దు చేయవలెను.

(4) ధాన్య సమీకరణం చేసినతర్వాత ఆయా ప్రాంతాలలో ఎక్కువ డిపోలు తెరువవలెను. ధాన్యం దొరకడం కష్టంగా ఉన్న ఈ ప్రాంతీయులకు ఇది సహాయమగును. భూమి లేని కూలీలసంఖ్య ఎక్కువగా నుండుటచే వారికి డిపోలు అవసరము. ప్రతిగ్రామాని కొకటి ఉండుట మేలు.

(5) ఈ సలహాలు కనుకూలంగా చూచి ఈ విధానాన్ని అమలు జరుప వలసిందని ప్రభుత్వాన్ని కోరడమైనది. ప్రజలు ఈ విధానాలతో సహకార మొనర్చవలెనని కోరుచున్నాము.

జిల్లాబోర్డు సభ్యురాలు

శ్రీమతి ఏ. వి. రాజకుమారిగారు (కడప) కడప జిల్లాబోర్డు సభ్యురాలుగా నియమింపబడెను.

భట్టిప్రోలు ఆయుర్వేద వైద్యశాల

భవననిర్మాణమునకు పంచాయితీ బోర్డువారి విరాళము

నిడుబ్రోలు, ఆగస్టు 11: భట్టిప్రోలు లోకల్‌ఫండు ధర్మాయుర్వేద వైద్యశాల శాశ్వత స్వంతభవన నిర్మాణనిమిత్తము వైద్యశాల మెడికల్ ఆఫీసరు గారగు డా॥ నారాయణం కేశవాచార్యులుగారు ఈ గ్రామమునకు వచ్చిన రెండు సంవత్సరముల కాలములో వైద్యశాలాభివృద్ధికి మిక్కిలి పాటుపడుచున్నారు. ఈ వైద్యశాల కేవలము భట్టిప్రోలు, అద్దేపల్లివాసులకే గాక పరిసరగ్రామవాసులగు వెల్లటూరు, పెరమర్రు, సూరేపల్లి, వేమవరం, కోనేటిపురం, ఐలవరం, కనగాల గ్రామవాసులకు మిక్కిలి ఉపయోగకారిగా యున్నది. ఈ వైద్యశాల దినవారి హాజరు నూరు (100)మంది అని తెలియుచున్నది. అటుల అందరికి అందుబాటుగ నుండు ఈ వైద్యశాలకు ఈ గ్రామమునందు అద్దె గృహములు జిల్లాబోర్డువారొసంగు రు. 5 0-0 రూపాయలకు చిక్కుట మిక్కిలి కష్టముగా నుండి రెండు సంవత్సరముల లోపల హాజరుగృహములు మార్చవలసివచ్చినది. గనుక ఈ వైద్యశాలకు శాశ్వతస్వంత భవననిర్మాణము ముఖ్యావసరమని వైద్యశాలాధికారులు తలంచి గుంటూరుజిల్లా బోర్డువారి కొక విజ్ఞప్తి నందజేసిరి. అందు ఈ గ్రామమునందుగల పంచాయితీబోర్డువారి యొద్ద నుండియు, ధర్మదాతలగు పౌరులయొద్దనుండియు సుమారు 4000 రూపాయలు వసూలు కాగలవనియు నూతన వైద్యశాల భవనమునకు ముందు అట్టి ధర్మదాతల పవిత్రనామములు వ్రాయవలసినదనియు తక్కిన 4000 రూపాయలు బోర్డువారు భరించి 8000 రూపాయలకు భవన నిర్మాణమునకు పూనుకొనవలసినదనియు విజ్ఞప్తిలో కోరబడెను. అందుమీదట జిల్లాబోర్డు యస్సాఆఫీషియో ప్రసిడెంటు గారగు శ్రీ తి. భాస్కరరావునాయకు వి. కె. యస్ గారి వైస్సులో వైద్యశాలాధికారి పంపుకొన్న విజ్ఞప్తిలోని విషయములకు అంగీకరించుచు భట్టిప్రోలు పంచాయితీబోర్డువారికి ఆ విజ్ఞప్తిని పంపి పంచాయితీబోర్డువారి అభిప్రాయమును కోరినట్లు తెలియుచున్నది. అందుమీదట పంచాయతీబోర్డువారు 31-7-44 తేదీని జరిగిన బోర్డు మీటింగునందు బోర్డు అధ్యక్షులు యస్సెక్యూటు ఆఫీసరుగారు సభ్యులు తీవ్రముగా ఆలోచించి భట్టిప్రోలునందు గల వైద్యశాలకు శాశ్వత స్వంతభవన నిర్మాణము ముఖ్యావసరమనియు, వైద్యశాలాధికారుల విజ్ఞప్తి సమంజసమని తీర్మానించి భవన నిర్మాణమునకు 1000 రూపాయల విరాళమును మంజూరుచేసి తదితర ధర్మదాతల విరాళములకు మార్గదర్శకులైరి.

(స్వ. వి)

వీరశైవుల విద్యార్థి గృహము

హిందూపురం, ఆగస్టు 11: శ్రీ తిప్పురాంతకం బప్పగారిగృహములో స్థానిక వీరశైవ ప్రముఖులు శ్రీ శివకుమారస్వామి గారి అధ్యక్షతక్రింద సభజరిపి హిందూపురములో వీరశైవ విద్యార్థి నిలయమును స్థాపించుట తీర్మానించిరి. శ్రీ శివకుమారస్వామిగారు మొదట తామే ఆదర్శంగా పై గృహ నిర్మాణానకిగాను రు 1008 లు విరాళముగా నిచ్చిరి. పురములో ప్రముఖ వీరశైవులైన శ్రీ కోలాల నరువంజప్పగారు పై హాస్టలు నిర్మించుటకు 2 ఎకరముల స్థలమును, సిద్ధంగావున్న భావినీ, 20 వేల రూపాయలను విరాళంగా యిచ్చిరి. శ్రీ త్రిపురాంతకం బప్పగారు 10 వేలరూపాయలకు విరాళంగా యిచ్చిరి. అనేకమంది మంచి విరాళములు యిచ్చి యిప్పటికి 40 వేల రూ॥ల మొత్తాన్ని చేసిరి.

నూలు కంట్రోలరువద్దకు రాయబారం

నిడుబ్రోలు, ఆగస్టు 11: జగరుపల్లి వీవర్సు కోపరేటివు సొసైటీవారు చేనేత పారిశ్రామికసంఘంవారు చేనేత హేండ్లరు ఆఫ్ వీవర్సువారు యీరోజున భట్టిప్రోలు వచ్చి గుంటూరుజిల్లా టెక్స్‌టైల్ కంట్రోలు ఆఫీసరుగారికి వారికి నూలు సరఫరాలేక మగ్గములు ఆడివేయవలసివచ్చినదనియు చేనేత పారిశ్రామికులు నూలు నేసి సరఫరా కానందున కుటుంబపోషణకు చాలా యిబ్బందిపడుచున్నారనియు వెంటనే నూలుసప్లయి చేయుమని చెప్పగోరిరి. కంట్రోలు ఆఫీసరుగారు వీవర్సు కోపరేటివు సొసైటీకి నీరాలకు నూలు వెంటనే సప్లయి చేయుదుమనియు, హేండ్లర్సు ఆఫ్ వీవర్సుకు ప్రభుత్వమువారివద్ద వున్న నెం 21, 22 గ్రేడు నూలు చేస్తే సప్లయి చేయుదు మనియు చేనేతపారిశ్రామికులకు యిచ్చుటవున్న లయిసెన్సుదార్లవల్ల దామాషాప్రకారం నూలు యిప్పించుదుమని చెప్పిరి. (స్వ. వి.)

కవిసన్మానము

శ్రీ కాకరపర్తి కృష్ణశాస్త్రిగారికి సువర్ణఘంటాకంకణ బహుమానం

కాకినాడ, ఆగస్టు 7: నిన్న సాయంకాలము పిఠాపురం నాస్తవ్యులు పండిత శిరోమణులు బ్రహ్మశ్రీ వారణాశి సుబ్రహ్మణ్యశాస్త్రిగారి యాధ్యక్షతక్రింద కాకినాడ అన్నదానసమాజభవనములో జరిగిన బహిరంగసభలో కవికంఠీరవ కవిసూర్యధ్వజ శ్రీ కాకరపర్తి కృష్ణశాస్త్రిగారిని పురప్రముఖులు సువర్ణ ఘంటాకంకణముతో బహూకరించిరి.

సభకు వచ్చిన వారిలో ముఖ్యులు శ్రీ పైండా శ్రీరామకృష్ణయ్య, వెంకటనారాయణ, పెదరామకృష్ణయ్య జమీందారుగార్లు, కాలేజీ ప్రిన్సిపాలు శ్రీ బి. ఆర్. పొన్నుస్వామి అయ్యరుగారు, శ్రీ వెంపటి రామబ్రహ్మంగారు మున్నగు పురప్రముఖులును, వ్యాకరణస్థాపక శ్రీకుప్పా ఆంజనేయ శాస్త్రిగారు, శ్రీ ఆకొండి వెంకటశాస్త్రిగారు.

కాకినాడ నగర ముద్రణాలయాధిపతులు, ఈశ్వర పుస్తక భాండాగారమువారు, వైశ్య యువజనసంఘమువారు శ్రీ కృష్ణశాస్త్రిగారికి సన్మానపత్రములు సమర్పించిరి. శ్రీ గొట్టుముక్కల సుబ్రహ్మణ్యశాస్త్రి సోదరులు, విద్వాన్ శ్రీ పాలెపు వెంకటరత్న కవిగారు, సేత్రావధాని శ్రీ భద్రరాజు భాస్కరరాజుగారు, శ్రీ ద్విభాషి సోమనాథ శాస్త్రిగారు, శ్రీ కొంపెల్ల సుబ్బయ్యశాస్త్రిగారు, శ్రీ పెంపరాల సూర్యనారాయణ శాస్త్రిగారు అభినందన పద్యములు చదివిరి

సాహిత్యవిశారద శ్రీ కాశీభట్ల సుబ్బయ్యశాస్త్రిగారు, శ్రీ బులుసు వేంకటేశ్వర్లుగారు, విద్వాన్ కోపల్లె శివరామేశ్వరరావుగారు, ఆయుర్వేదాచార్య భిషగ్రత్న శ్రీ గొట్టుముక్కల సుబ్రహ్మణ్యశాస్త్రిగారు, శ్రీ వెంపటి రామబ్రహ్మంగారు, వకీలు, శ్రీ కృష్ణశాస్త్రిగారి గుణగణములు, కవితామాధుర్యమును శ్లాఘించుచు ఉపన్యాసములు గావించిరి.

మహామహోపాధ్యాయ వేదవిద్యావిశారద, కళాప్రపూర్ణ, కవిసార్వభౌమాది మహాబిరుదాంకితులును, శ్రీకృష్ణభారతాది శతాధికగ్రంథకర్తలగు బ్రహ్మశ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారి కోరికపై "కాకాభ్యుదయ" మను మహాప్రబంధము రచించి తూర్పుగోదావరిజిల్లా కలెక్టరుగారి యధ్యక్షత వహించిన సభలో శ్రీకృష్ణమూర్తిశాస్త్రిగారికి కృతి నొసగిన కవికంఠీరవ శ్రీ కాకరపర్తి కృష్ణశాస్త్రిగారిని బహుబహూకృతుల సత్కరించి "కవిసూర్యధ్వజ" యను నిగుదము నొసంగియున్నారు. అట్టి కృష్ణశాస్త్రిగారిని సత్కరించుటకు తగుతగు ఉచితమని అధ్యక్షులు నుడివిరి. మరియు ఆర్షధర్మములు పీఠిక సనాతన పద్ధతిని ఛందోబద్ధముగ కవిత చెప్పుచున్నందుకు శ్రీ కృష్ణశాస్త్రిగారి సభినందించిరి.

సంగీతవిద్వాన్ శ్రీ మునుగంటి వెంకట్రావుగారి సంగీత కచేరితో సభా కార్యక్రమము ముగిసెను.

సన్మానసంఘము తరపున శ్రీ గొట్టుముక్కల సుబ్రహ్మణ్యశాస్త్రిగారు అధ్యక్షులకు, వక్తలకు, సభాసదులకు వందనములర్పించిరి.

సభకు పూర్వము అల్పాహారవిందు జరిగెను. ఉదయం కవిగారిని పుష్పమాలాలంకృతుల గావించి నగరవీథుల మంగళవాద్యములతో ఊరేగించిరి.

ఉ॥ వి॥ జిల్లా జర్నలిస్టుల సభ

తే 11-8-44 తేదీని రైతాంగ ముద్రణాలయమున శ్రీ భమిడిపాటి కృష్ణమూర్తిగారి అధ్యక్షతను, ఉత్తరవిశాఖజర్నలిస్టులు సమావేశమై యీ జర్నలిస్టులసంఘ సభ్యులు శ్రీ జయంతి రామమూర్తి పంతులు, బి. ఎ. యల్. టి. గారు రాజమహేంద్రవరము వీరేశలింగం హైస్కూలునందు ప్రధాన్యయులుగా చేరినందున వారు సంపాదించిన రిజిస్ట్రేషనును యీ సభ వారంగీకరించుచు ఉపాధ్యక్షులుగావున్న శ్రీ గంటి రాయ్‌గారిని అధ్యక్షులుగను శ్రీ భమిడిపాటి కృష్ణమూర్తి (ప్రజావాణి ఎడిటరు) గారిని ఉపాధ్యక్షులుగను ఏకగ్రీవముగా ఎన్నుకొనిరి.

వివాహం

గుంటూరు: మద్రాసులో న్యాయవాదిగావున్న శ్రీ యం. వి. శేషయ్యగారి రెండవ కుమార్తె శ్రీలక్ష్మీదేవికిని, చేకిరాజు రామారావుగారి తమ్ముడు రంగారావునున్ను ఈ 12 వ తేదీన ఇచట వివాహం జరిగింది.

ఆరోగ్యకేంద్రం ప్రారంభోత్సవం

పుర్రిటిగడ్డలో ఈ 10 వ తేదీన ఆరోగ్యకేంద్రం ప్రారంభోత్సవం జరిగింది. రా॥ రాళ్లపల్లి అచ్యుతరామయ్య యం. బి, బి యస్ గారు అధ్యక్షత వహించినారు. డాక్టర్ కె. వి. ఆర్. శర్మగారు ప్రారంభోత్సవం జరిపారు. డాక్టర్ కె. గురుప్రసాదరావు, కె. వెంకట్రామశాస్త్రిగార్లు ఆరోగ్య సూత్రములగురించి వుపన్యసించినారు. డాక్టర్ రాజారావుగారు అంటువ్యాధులగురించి వుపన్యసించారు.

ఖరగపూర్ ఆంధ్ర యువజన సంఘము

23 వ వార్షికోత్సవము

ఆంధ్ర యువజనసంఘ 23 వ వార్షికోత్సవము స్థానిక ఆంధ్రపాఠశాలలో జరుపబడెను. ఈ సభకు కలకత్తా ఆంధ్ర సంఘాధ్యక్షులగు పార్వతీ సూర్యనారాయణగారు అధ్యక్షులుగా నెన్నుకొనబడినారు. వారు రాజాలని కారణమున అమెరికా కేంపు, హిజ్లి, (ఖరగపురము) ఆఫీసుసూపరింటెండెంటు పోటూరు అప్పలనరసయ్యచౌదరి, బి. ఏ., బి యల్. గారు సభాధ్యక్షులుగా నెన్నుకొనబడిరి.

ఆంధ్ర బాలబాలికల ప్రార్థనలతో సభారంభమైనది. ఆంధ్రపాఠశాల స్థాపకులలో నొకరైన కీర్తిశేషులు శ్రీయుత వాడపర్తి ఆదినారాయణగారి చిత్రపటమును, ఆంధ్ర సభారత్న శ్రీ భండారు దండపాణిపంతులుగారు బహిర్గతము చేసిరి. స్థానిక ఆర్యసమాజ బాలురు తమ కత్తిసాము విద్యను ప్రదర్శించిరి. ఆటపాటలలో పాల్గొనిన ఆంధ్ర పాఠశాల బాలబాలికలకు బహుమతు లివ్వబడెను. తరువాత ప్రాథమికవిద్య మాతృభాషలో అవసరమని శ్రీ అడపా ధర్మారావు ఎం ఏ. గారు, రాష్ట్రీయతాంధ్ర విద్యాపరిషత్ ప్రధాన కార్యదర్శియగు శ్రీ చాగంటి అప్పారావుగారు ఉపన్యసించిరి. సభాపతి రాష్ట్రీయతాంధ్రులను తమ కర్తవ్యమును మరువకూడదని హెచ్చరించిరి. పిమ్మట అల్పాహారములతో పాఠశాలకు సంబంధమగు కార్యక్రమము ముగిసెను.

సంఘాధ్యక్షులు శ్రీ సేమాని సూర్యనారాయణగారు అస్వస్థులై యుండుటచే సభకు రాజాలకపోయినందున సంఘోపాధ్యక్షులగు శ్రీ వారణాసి పద్మదేశిగారు వారిస్థానము నలంకరించిరి. తరువాత సంఘ కార్యక్రమము ప్రారంభమైనది.

సంఘప్రధాన కార్యదర్శి వార్షిక నివేదికను, ఆదాయ వ్యయపట్టికను, సంఘ నిబంధనలను సభ్యుల ఆమోదమునకై చదివి వినిపించిరి. తరువాత ఆంధ్రపాఠశాల స్థాపకులలో నొకరైన శ్రీయుత యింజ్ల కోటయ్యగారికి, ఆయన బదలీ సందర్భమున వీడ్కోలు సన్మాన పత్రమును సంఘ భ్యులర్పించిరి. పిమ్మట ఆంధ్రోద్యమముపై శ్రీ యింజ్ల కోటయ్యగారు, శ్రీ గాది రాఘవరావుగారు, శ్రీ వాన్నంది రామచంద్రరావుగారు ఉపన్యసించిరి. ఆపైని 1944-45 వ సంవత్సరమునకై నూతన కార్యనిర్వాహకవర్గమును సభ్యు లెన్నుకొనిరి.

గంటూరుజిల్లా విద్యార్థి కాంగ్రెసు ప్రతినిధుల సభ

తెనాలి, ఆగస్టు 13: తెనాలి నేషనల్ క్లబ్బులో నిన్నటిరోజున గుంటూరుజిల్లా విద్యార్థి కాంగ్రెసు ప్రతినిధుల మహాసభ శ్రీ కెట్టి నాగేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగింది. వివిధ తాలూకాలనుండి సుమారు 50 మంది ప్రతినిధులు సభకు వచ్చారు. ఉదయం 9 గంటలకు వివేకవర్ధనీ సభ ప్రారంభమైనది. ప్రథమంలో ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ కోగంటి వెంకటరామయ్యగారు ప్రతినిధులకు స్వాగతమొసంగిరి. జిల్లావిద్యార్థి కాంగ్రెసు అధ్యక్షుడు కె. పాండురంగారావుగారు ప్రస్తుతం జిల్లాలో నున్న హైస్కూళ్లలో విద్యార్థి కాంగ్రెస్ సభ్యులు 8,000ల మంది చేరదనియు, చీరాల, నరసాపురం, వగైరా ప్రదేశాలనుండి యింకా ప్రాథమిక సభ్యుల సంఖ్య రాలేదనియు, తమ రిపోర్టులోని హంగామాలను సభికులకెరిగించారు. విద్యార్థి కాంగ్రెసు కార్యక్రమం, దాని ఆశయాలు క్రమశిక్షణా పద్ధతులను గురించి విపులముగా చర్చించి తీర్మానాలు చేసినారు.



కీ॥ శే॥ జి. ఆనందరావుగారు

వీరు విశాఖపట్నం కోమలవిలాస్ ప్రొప్రయిటరుగ నుండెడివారు. సుహృదయులు. గత సంవత్సరం శ్రీకృష్ణజయంతినాడు స్వర్గస్థులైరి. రంగూన్ రక్షణార్థులను దొక్కువగ ఆదరించిరి. వీరి జ్ఞాపకార్థము 11-8-44 వ తేదీని 200 మంది వీధులకు అన్నదానము, మిత్రులకు భోజనవిందు జరిగినది. వీరి ఒరిజినల్ టైలవర్ణచిత్రమును స్థానిక నాగేశ్వర ఫోటో స్టుడియోవారు వ్రాసిరి. (స్వ.వి.)

దేశ సౌందర్య మర్మము

కురులకు అందమును గలిగించు రహస్యము వాటి ఆరోగ్యమునను, శ్రద్ధతోను కాపాడుట యందున్నదే గాని, పలువిధములుగ నలంకరించుటయందు దేమియు లేదు. కనుక ఆరోగ్యకరమై, మెరయుచు నుండు కురులే మీ సౌందర్యవికాసములను పెంపొందించగలవు.

టాంకోకోకోనట్ హేర్ ఆయిల్ & షాంపూ

A TATA PRODUCT

టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

TH 4295

"స్టార్ రంగూన్ డైమండ్లు"
ఇతర డైమండ్లకంటె మేలైనవి.
ఏ. సుబ్బరాయులుచెట్టి,
షరాఫ్ మర్చంట్,
బిగ్ బజార్ స్ట్రీట్, తిరుచినాపల్లి.
షరాపు లందరివద్ద దొరకును.

వ్యాపారస్థులకు మంచి తరుణము

రసాయనములు	ఎసెన్షియల్ ఆయిల్సు	ఔషధాలు
రంగులు	ఎరువులు	వగైరా,
సుగంధ ద్రవ్యములు	గంధకము	వగైరా.

కొనదలచినట్టిగాని, అమ్మదలచినట్టిగాని స్టాకిస్టులు, డీలర్లు మాతో సంప్రదించ గోరెదము.

R. S. KOTHARY & CO., 7, Karbala Mohammad St., Calcutta.
Telegraphic address "Overmatch" Phone - B. B. 5 6 2:

ప్లేయర్స్ సిగరెట్లు వర్జీనియా పొగాకులో శ్రేష్ఠమగునంత ఉత్తమ తరగతి ఆకులనుంచి తయారుచేయబడినవి. ఇవి పట్ట మనుమతించిన గరిష్ట ప్రమాణమువరకు అమెరికానుంచి దిగుమతియగు వర్జీనియా పొగాకులనుంచి తయారుచేయబడినవి.



1/4/- లకు 50 — 50 for 1/4/-
4 అణాలకు 10 — 10 for 4 As.

పన్ను అమలులోనున్న ప్రాంతములందు గాని రాష్ట్రములందు గాని అవసరము.

JOHN PLAYER & SONS, ENGLAND

నెరిశినవెంట్రుకల ఔషధము

రంగు పూయనక్కరలేదు. ఆయుర్వేదచికిత్స తెల్లనిరంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపునిచ్చును. గుణంకానిచో డబ్బు వాపసు చేయబడును. తెలుపు కొంచెమైయుండిన రు. 2 మధ్యతరమైయుండిన రు 3-8-0. పూర్తిగా యుండిన రు. 5/-

గమనింపు :—ఇది మెప్పుకు, పంటికి మంచి పోషకమిచ్చు దైవౌషధము.

SANKAT HARAN OUSHADHALAYA, P. O., KATRISARAI (GAYA)



ఆంధ్రమహాసభ మెమొరాండము

ప్రభుత్వం జనాభుగూర్చి సర్ విజయారు గవర్నరు కార్యదర్శికి ఉత్తర ప్రత్యుత్తరాలు

ఆంధ్రమహాసభవారు గవర్నరుకు సమర్పించిన మెమొరాండముపై ప్రభుత్వము వారి ప్రత్యుత్తరం పత్రికలలో ప్రకటింపబడినదు తన కదలేదని సర్. విజయగారు జూలై 21 వ తేదీన మద్రాసు గవర్నరు ప్రైవేటు సెక్రటరికి వ్రాసిరి. ఈ మెమొరాండం వ్రాయబడిన కాకితములపై యున్న అడ్రెసును ప్రమాణంగా గైకొని ప్రభుత్వమువారు తమ ప్రత్యుత్తరము మే 23 వ తేదీన 'ఆంధ్రమహాసభ అధ్యక్షులు బెజవాడ' అను చిరునామకు పంపినట్లు ప్రైవేటు సెక్రటరి బదులు వ్రాసిరి.

ఈ జాబు తనకుచేరలేదనియు పోస్టలు డిపార్టుమెంటు ద్వారా ఈ విషయమై పూర్తి విచారణ జరుపవలెనని కోరుచు సర్ విజయగారు గవర్నరు కార్యదర్శిని కోరుచు తంతివార్త పంపిరి.

మదరాసు ధరలు

మదరాసు, ఆగస్టు 15:

చక్కెర : కాస్పూరు 47-5-6. 47 6-9 బంగారు, వెండి : పవరను 1 కి (విల్లరదర) 51-14-0 పెట్రోలంగాడు టులం 75-13-0: పీపువెండి టులము 100 కి (రెడి) 134-0-0 టులంవెండి 1 కి 1-6-0.

పేర్పుటాక్సు, ప్రత్యేకం.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, ఆగస్టు 14:

న్యూయార్కు వ్రత్తి : అక్టోబరు 21-24/21-25: డిసెంబరు 21 06/21-C6 జనవరి 20 98 / 20 98 మార్చి 20 84 / 20-85 మే 20 65/20-65 జూలై 20-43/20 42 మిడ్లింగ్ హాబరు 21-99

అక్టోబరు	(గరిష్టధర)	21-39
	(కనిష్టధర)	21-16

అక్టోబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెం	21-39
నేటి ముగింపు వెం	21 24

ఆంధ్రమహాసభ-లక్షమంది సభ్యులు

ఆంధ్రసంస్థల గొప్పసహాయ మవసరము

ఆంధ్రమహాసభ ప్రధానకార్యదర్శిగా, హరిసర్వోత్తమరావుగారు గీట్లు వ్రాయుచున్నారు:-

ఆంధ్రమహాసభకు లక్షమంది సభ్యులను జేర్చుటకు కార్యనిర్వాహకవర్గమువారు దసరా గడువుగా నిర్ణయించినారు ఇప్పటికి దసరా యెంతో దూరమున లేదు. అచ్చటచ్చట సభ్యులను జేర్చుప్రయత్నములు కొద్దిగా జరిగినవి. కాని తగినంతవిధముగా ఇప్పటికింకను పని జరుగలేదు. ఇచ్ఛిక సేవగా ఇంటింటికి దిరిగి సభ్యులను చేర్చుటకు ప్రయత్నమునకు బద్ధకంకలుగుచున్నది. ఆంధ్రదేశమున నెల్లెడను తలచిన నిమేషమున ఇట్టికార్యక్రమమును గట్టిగా జేపుగల ఇచ్ఛిక సేవాదళము కలదు ఏర్పడియుండలేదు. ఎక్కడి మిత్రు లక్కడ పూనుకొని పనిచేసియెడల ఈకార్యము మూలకముగానైనా అట్టిసేవాదళమునకు అంకురార్పణము కావచ్చును. ఆంధ్రమహాసభ కార్యవర్గ సభ్యులు స్థాయిసంఘసభ్యుల మీద ఈ బాధ్యత హెచ్చుగా నున్నదనుటకు సందేహము లేదు. కాని వారి మూలకముగానే యీ పని జరుగవలెనని దేశ మెదురు చూడరాదు. ఆంధ్ర మహాసభ ఆంధ్రుల సర్వతోముఖాభివృద్ధిని సాధింపవలసియున్నప్పుడు సర్వతోముఖ సహాయము ఆంధ్ర మహాసభకు దేశమున సమకూరవలసియున్నది ఆంధ్ర మహాసభ యొటిమై సర్వతోముఖాభివృద్ధి సాధించగలదనుట వెట్టితనము. ఆంధ్రప్రజల సంస్థ ఏరూపమైనది యైనను ఏ మూలనుండునది యైనను ఏ ప్రజాకార్య నిర్వహణ మొనర్చునది యైనను తాను ఆంధ్రమహాసభతో అవినాభావ సంబంధము కలదియని స్థిరచినప్పుడే ఆంధ్రమహాసభకు సర్వతోముఖత్వము సిద్ధింపగలదు కాబట్టి ఆంధ్రసంస్థల నిర్వాహకులందరికిని నేనుచేయు విన్నపము ఏమంటే, అయ్యా, మీ సంస్థలన్నిటి ప్రతినిధి ఆంధ్రసభ. మీయన్ని సంస్థలలోని సభ్యులను మొత్తముగా ఆంధ్రసభలో నుండదగినవారు. కాబట్టి యే యే ఆంధ్రసంస్థ ఆంధ్రమహాసభోద్దేశములయిన ఈక్రింది యుద్దేశముల నంగీకరిస్తుందో ఆయా సంస్థల కార్యనిర్వాహకులు కార్యదర్శిగాని అధ్యక్షుడుగాని పనిపూని తన సంస్థలోని సభ్యులందరికిని మా దరఖాస్తుఫారం పంపజేసి సంతకాలు చేయించి ఆణాపంతున చందా వసూలు చేసి డబ్బు, సభ్యులిస్టు మాకార్యాలయానికి పంపితే (1) ఆంధ్రమహాసభను, సభ్యులను చేర్చినవారవుతారు. (2) ఆంధ్రదేశమందలి ప్రజాహిత సంస్థలీ యీ విషయములో నియీప్రాంతములో నీయీసంస్థ పనిచేయుచున్నదని కేంద్రస్థానంలో రికార్డు చేయడానికి తోడ్పడినవారవుతారు. (3) ఆంధ్రోద్యమాన్ని బలపరచేసంస్థలిన్నియున్నవని లోకానికి ప్రకటించుటకవకాశ మిచ్చినవారవుతారు. (4) ఆంధ్రోద్యమ మంటే పట్టిమాటయని పేలవంగా పలికే పరులకు గట్టి జవాబు చెప్పినవారౌతారు. దయచేసి వెంటనే శ్రద్ధ తీసికోండి. మీ సభ్యులను మా కణాసభ్యులుగా చేర్చడం మీకు సుళువు. మా కార్యవర్గ సభ్యులకూ అంత సుళువుగాదు. మా స్థాయిసంఘ సభ్యులకూ అంత సుళువుగాదు. కోరినవారికి మేము ఫారములు పంపుతాం. ఒక్కొక్కసంస్థ ఒక్కొక్కచిన్న పుస్తకం కట్టి తలన మా దరఖాస్తు ఫారమతికించి తమ సభ్యుల యదిరి సమ్మతులు తీసికొన్నా తీసికోవచ్చును.

ఆంధ్రసంస్థలు యెక్కడ ఉన్నా బ్రిటిషులో ఉన్నా సంస్థానాలలో ఉన్నా మద్రాసురాష్ట్రంలో ఉన్నా రాష్ట్రేతరాలలో ఉన్నా పల్లెటూళ్లలో ఉన్నా పట్టణాలలో ఉన్నా వాటిని నిర్వహించే వారికంటే యెక్కువ దేశసేవకులను భక్తులను ఎచ్చటనుండి తేగలము? మా కార్యవర్గంలోనూ స్థాయి సంఘంలోనూ చాలామంది అట్టి కార్యనిర్వాహకులే యుందురు. కావున వారినీ వీరిని జాగ్రత్తగా పూనుకొని దరఖాస్తునమూనాలు మా కార్యాలయానికి వ్రాసి తెప్పించుకోవలసినదని కోరుచున్నాను.

సభోద్దేశములు

(1) ఆంధ్రత్వ విశిష్ట వికాససిద్ధికై ప్రయత్నించుట;

(2) ఆంధ్రరాష్ట్ర స్థాపనకై సత్యమైనట్టియు శాంతియుతమైనట్టియు సర్వవిధ ప్రయత్నములను గావించుట;

(3) ఆంధ్రభాష, విజ్ఞానము, కళలు—ఈ మూడింటి అభివృద్ధికి, ఆర్థికాది సర్వతోముఖమయిన ఆంధ్రాభ్యుదయమునకును నిరంతర కృషిచేయుట.

అస్వస్థత

శ్రీయుత గుంటూరు సుబ్బారావుగారు (పెదపులిపర్రు) గొప్ప జాతీయవాది (కాంగ్రెసు) చాలకాలమునుండి సుస్థిగా యున్నారు. ప్రస్తుతం రేపల్లెలో వైద్యచికిత్స నొందుచున్నారు.

ధాన్యనేకరణ ఆర్డినెన్సు

పంటఉత్పత్తికి గొడ్డలిపెట్టు

నెల్లూరు, ఆగస్టు 12: ప్రభుత్వం యీమధ్య ధాన్యనేకరణకొరకు ప్రకటించిన ఆర్డినెన్సు రైతులకొక్కొ కలవరపెట్టింది. మిసలుగా వున్న ధాన్యాన్ని నేకరించి తమకు ప్రాంతాలు కందించి బీదల నాదుకొనుటకు చేయు ప్రతికార్యమునకు ప్రభుత్వానికి రైతుల సహకార్యవుంటుంది. కాని యీలాటి అసమంజసపు వుత్తర్వులవల్ల ప్రభుత్వం రైతుల సహకారాన్ని పొందలేకపోగా మీదుమిక్కిలి వారు కోరుచున్న అత్యధిక ఆహారోత్పత్తి ఫలప్రదం కాక అసలాహారోత్పత్తే కుంటుపడవచ్చు. యేనాడు రైతుకు అధికాహారోత్పత్తి చేయుటకు ప్రభుత్వం సంపూర్ణ సహాయం చేసి రైతు మనస్సు రంజిల్లజేస్తారో ఆనాడు రైతాంగం తమ విధ్యుక్త ధర్మాన్ని నెరవేర్చుట ద్వారా అత్యధికాహారోత్పత్తికి పూనుకొని మిత్రమండలి యుద్ధకృషికి దోహదమిచ్చే ప్రధానలంబించి సైనికుల పోషించుటకు, దేశంలో బీదప్రజానీకాన్ని కరువుకాటకాలనుండి తప్పించుటకు ఎక్కువ పంటలు పండించుట ద్వారా ప్రభుత్వానికి సహాయపడతారు. కాని యిలాటి ఉత్తర్వువల్ల రైతాంగము విసిగి, నేసారి నిరుత్సాహు లౌతారో నిస్పృహ జనించిన మనిషి యేపనీ చేయలేడు. వళ్లొక్క రైతుకు ఎన్నో ప్రదేశాల్లో, ఎన్నో గ్రామాల్లో భూము లంటాయి వాటిలో పండిన పంట ఆచోటనే వుత్తరువు వచ్చేవరకు వుంచాలంటే రైతు కెంత వ్యయప్రయాసో, ఎంత నష్టమో ప్రభుత్వం గమనించలేదు. దైవందిన ప్రతికార్యములోను రైతు ప్రభుత్వ వుద్యోగుల హజారాల కాచుకొని వుండేటట్లు చేయు యీలాటి వుత్తర్వులవల్ల యింకా రైతాంగము కష్టాల పాలౌతోంది. అసలు ఎలా అధికపంటలు పండుతాయో, ఆ కార్యక్రమం దిగ్విజయంగా సాగాలంటే నీటి వనరులు, రైతులపై మోపబడిన అధిక శిస్తులు, యితర నిర్బంధాలు తొలగించక, వ్యవసాయ ఖర్చులకు, ప్రతివాని భత్యానికి న్యాయంగా ఆయా ప్రాంతాలవట్టి ఎంత నిర్ణయించాలో ఆ లెఖలు తేల్చక, అదరిని వకటే గాటగట్టి యీ వుత్తర్వు ప్రకటించుట మంచిదికాదు. జమీందారీ ప్రాంతాలు తీసుకోండి. చెర్వుల రిపేరు లేవు. చేసిన యిరిగేషన్ పన్నులు గతేమైందో యింకా అంతులేదు. అక్రమ శేస్సులు, ముంచేట్లు కట్టగా అధిక ఆహారోత్పత్తికి ప్రతిబంధకాలవి పన్నులు తొలగించబడలేదు యివన్నీ జరుగకపోగా మెట్టప్రాంతాల్లో ఎకరానికి సాధారణంగా ఎంత పండుతుందో, కుటుంబ అవసరాలు, ఋణభారాలు, వ్యవసాయ ఖర్చులు, కిట్నాటి లెక్కలు తయారు చెయ్యలేదు. వ్యవసాయ పనిముట్లు సప్లయి విషయం కలలో కూడా ప్రభుత్వం తలంచలేదు. అందులో జమీన్శిస్తులకు పట్టు రాకతలిచే ధాన్యపు జట్టులు, నాముకు వర్తకులకద్ద జమీన్ రైతాంగము అప్పులు తీసుకొనుపద్ధతి మాన్పించుటకు ప్రభుత్వం ఎలాటి సదుపాయాలు కల్పించలేదు. ఇవన్నీ యిలా వుండగా ప్రభుత్వం యీ ఆర్డినెన్సును ఆలోచనారహితంగా జారీ చెయ్యడం రైతాంగముపై యింకా వుద్యోగుల పెత్తనం ఎక్కువ చేసి వారల సహకారాన్ని పోగొట్టుకొనుటే యిప్పటివరకు జమీన్ రైతుసంఘాలు, రైతుసంఘాలు ప్రభుత్వ అత్యధికాహారోత్పత్తి విధానాన్ని బలపరుస్తూ రైతాంగాన్ని యీ కార్యక్రమానికి వుత్సాహపుజేస్తూ వచ్చినవి. ప్రభుత్వం యిలాటి ఆర్డినెన్సుల ప్రకటించుట ద్వారా రైతుల యిబ్బందుల గమనించకపోగా, వుద్యోగులవాతరైతుల పడవేయుటే అనుచితం. గనుక ప్రభుత్వం యిలాటి సంకుచిత దృష్టికదలి రైతాంగావసరాల గుర్తించి వారలధాన్యానికి న్యాయమైన ధరల నిర్ణయించి వ్యవసాయ పనిముట్లను విరివిగా కంట్రోలు రేట్లకు వారల కందిస్తూ హృదయపూర్వకంగా అత్యధికాహారోత్పత్తికి సహాయపడుతూ ఆయాప్రాంతాల్లో రైతులకున్న ప్రత్యేకయిబ్బందుల గమనిస్తూ వారలకంగీకారయోగ్యమైన ధాన్యనేకరణ ఆర్డినెన్సును ఆమలులోకి తెస్తే అప్పుడు రైతాంగమంతా సంతోషపూర్వకంగా ఆ ఆర్డినెన్సుకు తలొగ్గుతారు. ఈ విషయంలో రైతులు తమసంఘాలద్వారా తమ కనీస కోర్కెలు నెరవేర్చుకొనుటకు కృషిచేయాలని కోరుచున్నాను.

రావిపాటి మహానందచౌదరి.

ధర్మాదాయసంఘం ఇన్‌స్పెక్టర్

నంద్యాల: శ్రీ కాలూరు జగ్గారెడ్డి గారు, ధర్మాదాయ సంఘం ఇన్‌స్పెక్టర్ జి. కృష్ణారెడ్డిగారి రీపూరిమంచి బదలీఅయిన సందర్భమున వారి గౌరవార్థం ఒక తేనీటి విందొసగిరి. కొత్తగా నియమింపబడిన ఇన్‌స్పెక్టర్ వెంకోబరావుగారు చార్జీ తీసుకొనిరి.

రెండవ రంగం

1 వ పేజీ తరువాయి

బడ్డున ఒక బ్రిడ్జిహెడ్డును సైతం స్థాపించుకున్నారు వైర్ ప్రాంతంలో మిత్రసేనలు దాదాపు మూడుమైళ్ల వరకు పురోగమించినవి. మోరైయిన్ పరిసరాలలో ఎన్నదగిన ఘటితం ఏదీ లేదు.

ఫలెయిసీ పైకి పురోగమిస్తున్న కెనడియన్ ప్రథమ సైన్యానికి మిత్రదళాలు విశేషంగా సహాయపడుచున్నవి.

విశేష సంఖ్యాబలం గల మిత్రసేనలు ఆర్జెంటాన్ ప్రాంతాన్ని చేరినవని సుప్రీమ్ కార్యాలయ ప్రకటన:

ఓర్నేనదికి తూర్పుగా మిత్రసేనలు మరి కొంత దూరము పోగలిగినవనీ, క్లెయిరిటిజాన్ దూరపట్టణాలలో ప్రవేశించినవనీ ఐసెన్‌హోవర్ కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

క్లెయిర్ టిజాన్ బ్రెటిల్లీకి 6 మైళ్ళు దక్షిణంగాను, థర్టీహోర్ట్స్‌కు మూడున్నర మైళ్లు ఆగ్నేయంగాను వుంది.

సెయింట్ పీరీవిల్లీకద్ద కాండీరస్తాకు రెండువైపులా వున్న మిట్టగూడు పైగా మిత్రపురోగమనం సాగుతున్నది. మోరైయిన్‌కు దక్షిణంగా పురోగమించిన మిత్రసేనలు జర్మనులు మాటుపెట్టిన మందుగుండు గనులను, శత్రు ఫిరంగి కాల్పులను ఎదుర్కొన్నారు. బ్రిటనీలో డిన్నార్టుపై ముట్టడి ఇప్పటికి సాగుతున్నది. సెయింట్‌మాలోలో జర్మనులు ఇప్పటికీ ప్రతిఘటన సాగిస్తున్నారు. డ్రెస్ట్ పరిసరాలలో మిత్రసేనలు స్వల్పంగా ముందుకు పోయినవి. లా ఓరియెంట్‌కద్ద మార్పేమీ లేదనికూడా అధికారప్రకటన తెలియజేస్తున్నది.

విమాన దాడులు

సీన్‌నదికి ఉభయపార్శ్వాలలోనూ, పారిస్ మొదలు సముద్రంవరకువున్న రహదారుల జంక్షన్లపై మిత్రవిమానాలు విజృంభించి దాడులు జరిపినది.

ఫలెయిసీ ప్రాంతంలో మిత్రసేనలు నాల్గున్నరమైళ్లరంగంలో పురోగమిస్తున్నవని తెలుస్తున్నది. అసేంగ్ ఓడాన్‌కు దక్షిణంగా వాసీప్రాంతంలో మిత్రసేనలు వాసీపట్టణానికి మైళ్లున్నరలోకి చేరినవి. టించిబ్రేకూడా మిత్రసేనలు సమీపిస్తున్నవి. కెనడియన్ సేనలు లెయిజ్ నది పడమటిఒడ్డును దాటినవి.

చక్రబంధ ఫలించలేదట

బలీయమైన అమెరికన్ టాంకుదళాలు అలెంకాన్‌కు ఉత్తర దిశనుంచి కేన్‌కు దక్షిణంగా వున్న జర్మన్ శ్రేణులను అనేక వందల గజాలు వెనుకకు త్రోసివేసినవనీ, ఆ జర్మన్ టాంకు దళాలు అదనపు నాజీసేనలు వెళ్లినవనీ, నగర ఆక్రమణకై అమెరికనులు చేసిన యత్నాలు విఫలమైనవనీ కూడా ఇదే ప్రకటన తెలుపుతున్నది. మిత్రసేనలు విపరీతమైన వొత్తిడినే కలిగిస్తున్నవట గానీ, ఏ మంత ఎన్నదగిన విషయమేదీ లభ్యం కావడంలేదట. ఆలెంకాన్ ప్రాంతంలో జర్మన్ కవచదళాలు మిత్రసేనలను ఎదుర్కొంటున్నారట. తీవ్రయుద్ధం జరుగుతున్నదని తెలుస్తున్నది

సెయింట్‌మాలోకు ఆగ్నేయంగా వున్న ఫ్లూర్‌ట్యూట్స్ అనే రోడ్ల జంక్షను జర్మనులు వదలివేశారట. ఫలెయిసీ పరిసరాలలో మిత్రులు మూడుగంటలవ్యవధిలో రెండుమైళ్లు ముందుకు దూసుకుపోగలిగారు.

పశ్చిమ యూరప్‌లో జర్మనులను అతి ఘోరమైన పరాజయం ఎదుర్కొనబోతున్నదనీ, ఫాసిస్టుగ్ సేనలు క్రమేపీ నాశనమవుతవనీ, ఫలెయిసీపై ఆడకత్తెవ్యూహం సాగుతున్నదనీ ఒక ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

ఫలెయిసీ మిత్రసేనల గుప్పిటిలోకి రావడంతో రెండు జర్మనదళాలు వెనువెంటనే నాశనం కాబోతున్నవి లక్షకుపైగా సైనికులు, దాదాపు 1200 టాంకులు, 400 పెద్దరకం వాహనాలు పాపోతున్నవి. పలాయనమార్గం వెడల్పు 12 మైళ్లకు తగ్గిపోయింది.

క్లాగ్ సేనల దురవస్థ

జైన్‌నది ఒడ్డున 50 మైళ్ల పొడవున, 50 మైళ్ల పొడవునా ఫాక్‌కూగ్ సేనలను నాల్గుదిశలనుంచీ దలిచివేయడ మవుతున్నదని రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు. ఫలెయిసీపద్ద ప్రధమలక్ష్యాలన్ని మిత్రవశమైనవి.

బ్రెస్ట్‌వద్దవున్న జర్మనునౌకలపై మిత్రవిమానాలు బాంబు జల్లినవి.

ఇదే తగినసమయమనీ, మిత్రసేనలు ధీరచిత్తంతో, స్థిరసంకల్పంతో పోరాడాలనీ, ఐసెన్‌హోవర్ ప్రత్యేక ప్రకటనద్వారా హెచ్చరికచేశాడు.

జాతీయ విప్లవం

ఫ్రాన్సులో జర్మనులపై జాతీయ విప్లవం సాగినవలసిందని ఫ్రెంచి తాత్కాలికప్రభుత్వం ఈరాత్రి హెచ్చరికచేసింది.

తలపాగాలతోనే అస్సెంబ్లీకి హాజరవ్వాలి

జంషెడ్‌పూర్, ఆగస్టు 13: జంషెడ్‌పూర్ శాసనసభ నేడు సమావేశమైనప్పుడు గజ్జక్షత్రియ కాకఫలెన్సు పార్టీకిచెందిన 14 గురు ఎన్నుకోబడిన సభ్యులు రాజాసాహెబ్ ప్రారంభోపన్యాసానికి హాజరు కాలేదు. సమావేశానికి, తలపాగాలను పెట్టుకుని రావలెనుగాని టోపీలు పెట్టుకుని రాకూడదని రాజాసాహెబ్ చేసిన ఉత్తర్వే దీనికి కారణము. అస్సెంబ్లీకి, ఫలానారీతిగా అలంకరించుకుని రావాలనే నిర్ణయంలేదని అది సభ్యుల యిష్టమేనని సదరు 14 గురు సభ్యులు తెల్పుచున్నారు.

నేడు రాజాసాహెబ్ సభలో మాట్లాడుచూ "అస్సెంబ్లీకి టోపీలుపెట్టుకుని హాజరు కాకూడదని యిదివరకే ఆర్డరు పాస్ చేసినప్పటికినీ, టోపీలు పెట్టుకునే హాజరవటం మర్యాదకా"దని చెప్పారు.

రష్యా యుద్ధం

1 వ పేజీ తరువాయి

తూర్పు ప్రష్యా సరిహద్దు యుద్ధం

మాస్కో, ఆగస్టు 15: రాయిటర్ ప్రత్యేక విలేఖరి యిలా తెలుపుచున్నాడు: తూర్పు ప్రష్యా సరిహద్దుకు అనతిదూరమున నగల బీజెర్జానది శ్రేణిలోని ఒసోలీపట్టణము పైరవ్యసుటుదెబ్బతీస్తున్నారు. ఆపట్టణం వశమైనమీదట ఒకనది మాత్రమే అడ్డు వుండును. ఇక్కడికి తూర్పు ప్రష్యా 16 మైళ్ల దూరమున నున్నది. రష్యనులు ఆ నదిని దాటినట్లు యింకా వార్తలేదు. కాని వాయ ఏమాత్రం కాలయాపన చేయరని ఎంచవచ్చును. బీజెర్జానదినుండి గ్రాజేవో అనే తూర్పుప్రష్యామీదికి రష్యనులు యే ప్రదేశంలో దండెత్తుతారో జర్మనులు ఊహింపలేకున్నారు. ఇపుడు తూర్పు ప్రష్యా సరిహద్దుకద్ద కాలక్షేపమన్న యుద్ధచర్యలు జర్మనుసేనలకు ముప్పు కలిగించునని గా నున్నవి. రాయిటర్.

శ్రీ! శ్రీ! రేపాక మంగన్నగారి కుమార్డు రెడ్డెయ్యగారు, పాలకొల్లు

సుప్రసిద్ధ వైశ్యశిఖామణులు. దానకర్ణులు 11-7-44 తేదీని దివంగతులయిరి.

వీరి స్మారకచిహ్నముగా వీరికుమార్డు శ్రీ రామారావుగారు యీక్రింది దానములు చేసి యితరులకు మార్గదర్శకులైరి.

(1) రు 2000/- హైస్కూలు భవన నిర్మాణమునకు (2) రు 850/- అన్నదాన సమాజమునకు (3) రు 116/- S.P.R.R Club (4) రు 116/- శివసంస్కృతశాలయము (5) రు 30/- గోసంరక్షణసంఘం (6) రు 800/- తెనిరి దానములకు (7) రు 550/- బీదలకు, బ్రాహ్మణులకు అన్నప్రదానమునకు.





నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగావర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు పేరుబడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

ప్రసిద్ధమైన హీరా టానిక్

వ్యర్థమైపోవు మీ ప్రాయమును, బలమును పెంచుటకు ఈ ఔషధం అమూల్యమయిన మూలికలచే శాస్త్రోక్తముగ తయారుచేయబడినది.

మలేరియాజ్వరము. న్యుమోనియా. టైఫాయిడ్ మేహాదాద్యములలో వచ్చు నరముల బలహీనమునకు ఇది ఉత్తమమైన ఔషధము.

ఏమియు రోగములేక యుండెడివారలకు సహితము ఈ ఔషధము ఒక్కొక్కనెల విడిచి సేవించినచో వీర్యము వృద్ధిజెందును.

గంభీర్ కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ వర్క్సు, లిమిటెడ్, బెంగుళూరు సిటీ.

కంట్రోలు ధరలకు అమ్మబడును. ప్రతిబిల్లాకు ఏజంట్లు కావాలి. వివరములకు వ్రాసి తెలిసికొనుడు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty Street, G. T., Madras.